RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :344 శనివారం, ఏప్రిల్ 11 , 2026, పేజీలు -20 వెల :5/-

## టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్...

# పెరిగిన కరవు భత్యం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగుల కరవు భత్యం (డీఏ) 2.1 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారికంగా ప్రకటించారు. తాజా పెంపుతో ఆర్టీసీ ఉద్యోగుల డీఏ 50.7 శాతం నుంచి 52.8 శాతానికి చేరింది. ఈ నిర్ణయంతో సుమారు 38 వేల మందికి పైగా ఆర్టీసీ సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. డీఏ పెంపు నిర్ణయం 2026 జనవరి నుంచే - మిగతా2లో

# పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

# మండిపడ్డ మంత్రి సీతక్క

తెలంగాణ పత్రిక ప్రతినిధి

అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. అంగన్వాడీ అంటే అమ్మఒడి అంటూ సీతక్క అభివర్ణించారు. మినీ అంగన్వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిందని.. ఆ టీచర్లకు ఇప్పుడు రూ.2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీలకు గతంలో సెలవులు కూడా ఉండేవి కాదని.. కాంగ్రెస్ సర్కార్లో వారికి సెలవులు ఇస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీకి దక్కుతుందని ప్రశంసించారు. మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో అంగన్వాడీ - మిగతా2లో



# పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన, అవగాహన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఇందుకు నిదర్శనమని అన్నారు. పలమూరులో పదేళ్లుగా ఒక్క పని చేయలేదని అన్నారు. - మిగతా2లో



# ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీ పై ఫోకస్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణెలి ధ్యేయంగా పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీ' ఇప్పుడు పెను సంచలనం సృష్టిస్తోంది. రౌడీషీటర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం ఇప్పుడు - మిగతా2లో



# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు . ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. - మిగతా2లో



# కాలిన నోట్ల కట్టల వ్యవహారం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. ఢిల్లీలోనితన నివాసంలో కాలిన నోట్ల కట్టలు దొరికిన ఘటనలో ఆయనను తొలగించేందుకు అభిశంసన పక్రియకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. - మిగతా2లో



# హరివంశ్ నారాయణ సింగ్ కు మరో ఛాన్స్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాజ్యసభ డిప్యూటీ చైర్మన్గా హరివంశ్ నారాయణ్ సింగ్ కొనసాగే అవకాశముంది. అనుభవజ్ఞుడైన నాయకుడిగా, నిష్పక్షపాతంగా సభను నడిపించే సమర్థత కలిగిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది. భారత పార్లమెంట్ ఎగువసభలో అత్యంత హుందాతనం గల నేతగా పేరుగాంచిన హరివంశ్.. మరోసారి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగబోతున్నారు.

- మిగతా2లో



## కేసీఆర్ను కలిసిన జీవన్ రెడ్డి..

# 'దేవుడే నన్ను పంపాడు'



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక ఘట్టం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ను ఈరోజు కలిశారు. - మిగతా2లో

# ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం ఎంతో కష్టపడ్డా




తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం తాను ఎంతో కష్టపడ్డానని, భూమి ఇవ్వాలని రైతుల కాళ్లు మొక్కుతా అని విజ్ఞప్తి చేసినట్లు మాజీ మంత్రి సింగరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపాలమూరు-రంగారెడ్డిల ో భాగమైన ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం నేనొక్కడినే 73 సార్లు వెళ్లి రైతులను కలిశానని గుర్తు చేశారు. - మిగతా2లో

# డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

## వారికి పునరావాసం కల్పిస్తామన్న శివధర్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మొత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి - మిగతా2లో

తెలంగాణ పత్రిక


# కాలిన నోట్ల కట్టల వ్యవహారం

-మొదటిపేజీ తరువాయి

ఢిల్లీలోనితన నివాసంలో కాలిన నోట్ల కట్టలు దొరికిన ఘటనలో ఆయనను తొలగించేందుకు అభిశంసన ప్రక్రియకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. గతేడాది మార్చి 14న ఢిల్లీ హైకోర్టు జడ్జిగా ఉన్న సమయంలో జస్టిస్ వర్మ నివాసంలో భారీగా నోట్ల కట్టలు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీని ఫలితంగా 2025 జులైలో లోక్‌సభలో 145 మంది, రాజ్యసభలో 63 మంది ఎంపీలు ఆయనపై అభిశంసన తీర్మానానికి నోటీసులు ఇచ్చారు. దీంతో లోక్‌సభ స్పీకర్ ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఏర్పాటును జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, ఆయన పిటిషన్‌ను జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. అంతకుముందు సుప్రీంకోర్టు అంతర్గత కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేసినా ఆయనకు చుక్కెదురైన విషయం తెలిసిందే. దీంతో ఇక లాభం లేదనుకుని ఆయన రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.

# పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

-మొదటిపేజీ తరువాయి

నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఇందుకు నిదర్శనమని అన్నారు. పలమూరులో పదేళ్లుగా ఒక్క పని చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే, రూ.8 లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదన్న జూపల్లి.. పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా? అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టును 80శాతం పూర్తి చేశామని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్దాలతోనే పాలన చేశారని, ప్రజలను మోసం చేశారని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని హరీశ్‌రావు చెబుతున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. రూ.80 వేల కోట్ల అంచనా వ్యయం ఉన్న ప్రాజెక్టులో కేవలం రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు ఎలా పూర్తి చేశారని నిలదీశారు. కనీసం కాలువల నిర్మాణం పూర్తి చేయలేదని, భూసేకరణ చేపట్టలేదని, పరిపాలనా అనుమతులు కూడా లేవని విమర్శించారు. ఎన్నికల ముందు హడావుడిగా పంపులు ఆన్ చేసి ప్రజలను వంచించారు తప్ప, ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరుపై రూ. 7 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రూ. 8,300 కోట్లు వెచ్చించాయని గుర్తు చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ భూసేకరణలో భాగంగా 2.5 శాతం మంది రైతులకు మాత్రమే నష్టం వాటిల్లుతోందనని... కానీ 97.5 శాతం మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు.

## కేసీఆర్‌ను కలిసిన జీవన్ రెడ్డి.. 'దేవుడే నన్ను పంపాడు' అంటూ భావోద్వేగం

-మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ ఆయనను సాదరంగా ఆహ్వానించి, ఆలింగనం చేసుకుని, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డితో పాటు ఆయన కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కూడా ఆయనతో పాటు ఉన్నారు. పాత మిత్రులు కలవడంతో అక్కడ ఎంతో ఆత్మీయ వాతావరణం నెలకొంది. కేసీఆర్‌ను చూడగానే జీవన్ రెడ్డి ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యారు. "అన్నా.. నన్ను దేవుడే మీ దగ్గరికి పంపాడు, మీతో కలిసి పనిచేయమని కోరాడు" అంటూ తన మనసులోని మాటను పంచుకున్నారు. తెలంగాణకు నష్టం జరుగుతున్న ప్రస్తుత తరుణంలో కేసీఆర్ నాయకత్వంలో పనిచేయాల్సిన అవసరం ఉందని జీవన్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. చాలా కాలం తర్వాత ఇన్నాళ్లకు కలిసి పనిచేసే అవకాశం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అంతకు ముందు, ఎర్రవెల్లికి చేరుకున్న జీవన్ రెడ్డికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు ఘనస్వాగతం పలికారు.

# డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

-మొదటిపేజీ తరువాయి

అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. మావోయిస్టు నేత హిడ్మా గెరిల్లాను వదిలి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలను బడ్సే దేవాకు, కేశాలుకు అప్పగించారు. అయితే, కొన్ని రోజులు కిందటే కమాండర్ దేవా.. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుపోయారు. ఆ తర్వాత బెటాలియన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సోడిమల్ల కేశాలు సైతం తాజాగా శుక్రవారం లొంగిపోయారు. ఇతనికి సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ వంటి పేర్లున్నాయి. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు.మొత్తం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు. వీరిలో గెరిల్లా బెటాలియన్ కమాండర్ సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలు, బంగారంతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, 1,007 తూటాలతో పోలీసులు ముందు మావోలు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే 800 గ్రాముల బంగారం సైతం అప్పగించినట్లు వెల్లడించారు. వీరి లొంగుబాటుతో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగైనట్లు డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు.గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా డీజీపీ ఎదుట లొంగిపోయారు. వీరిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు కూడా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించారు.

# పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

-మొదటిపేజీ తరువాయి

అంగన్వాడీలకు గతంలో సెలవులు కూడా ఉండేవి కాదని.. కాంగ్రెస్ సర్కార్‌లో వారికి సెలవులు ఇస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీకి దక్కుతుందని ప్రశంసించారు. మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో అంగన్వాడీ టీచర్లకు మంత్రి సీతక్క స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. స్మార్ట్ ఫోన్లు పంపిణీ సందర్భంగా తనపై వస్తున్న ఆరోపణలను సీతక్క ఖండించారు. తనపై కొంతమంది పిచ్చి వాగుడు వాగుతున్నారని ఆగ్రహించారు. అసత్య ప్రచారాలతో అబద్దాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సెల్ ఫోన్ల కొనుగోలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్ లైన్ టెండర్లు వేసిందని.. ఎక్కడా అవినీతి జరగలేదన్నారు. కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్ల ద్వారా మాత్రమే రూ.11,600 తక్కువ రేటుతో సెల్ ఫోన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు.తమ ప్రభుత్వం ఫోన్లు కొన్నది రూ.11 వేలకే అయితే రూ.14 వేలకు కొన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు సీతక్క. పేదలకు మంచి చేసే తమ లాంటి వాళ్ల మీద చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న వారికి లీగల్ నోటీసులు ఇస్తామని మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా గత ప్రభుత్వ పాలకులకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. నిజాలు ఉంటే నిరూపించాలని, అంతేగాని బట్ట కాల్చి మీద వేస్తామంటే ఊరుకునే పరిస్థితి లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్... పెరిగిన కరవు భత్యం

-మొదటిపేజీ తరువాయి

తాజా పెంపుతో ఆర్టీసీ ఉద్యోగుల డీఏ 50.7 శాతం నుంచి 52.8 శాతానికి చేరింది. ఈ నిర్ణయంతో సుమారు 38 వేల మందికి పైగా ఆర్టీసీ సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. డీఏ పెంపు నిర్ణయం 2026 జనవరి నుంచే అమల్లోకి వస్తుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల బకాయిలను రాబోయే నెలల్లో సప్లిమెంటరీ బిల్లుల ద్వారా విడతలవారీగా చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ డీఏ పెంపు వల్ల ఆర్టీసీపై ప్రతి నెలా అదనంగా రూ.2.82 కోట్ల ఆర్థిక భారం పడనుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని పునరుద్ఘాటించారు. సాధారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగులకు ఏటా జనవరి, జులై నెలల్లో డీఏను సవరిస్తారు. గత ఏడాది జులైలో కూడా ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం 2.1 శాతం డీఏ పెంచింది. తాజాగా మరోసారి డీఏను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' పథకం ఆర్టీసీకి ఆర్థికంగా ఊతమిస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగి, సంస్థ ఆదాయం వృద్ధి చెందింది. గత ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నాటికి ఆర్టీసీ సుమారు రూ.954 కోట్ల నిర్వహణ లాభాన్ని ఆర్జించింది. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి చెల్లిస్తుండటంతో సంస్థ కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయి. ఇదే సమయంలో కొత్త బస్సులను కొనుగోలు చేసి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా లాభాలను మరింత పెంచుకోవాలని ఆర్టీసీ యాజమాన్యం ప్రణాళికలు రచిస్తోంది.

# హరివంశ్ నారాయణ సింగ్‌కు మరో ఛాన్స్

-మొదటిపేజీ తరువాయి

మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనను నామినేట్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80 ప్రకారం.. సాహిత్యం, శాస్త్రం, కళలు, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష కృషి చేసిన 12 మందిని రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు. హరివంశ్ తనకున్న సుదీర్ఘ జర్నలిజం అనుభవం, సామాజిక స్పృహతో ఈ కోటాలో ఎంపికయ్యారు. బిహార్ నుంచి జేడీయూ తరపున ఎన్నికైన ఆయన సభ్యత్వ కాలం ఏప్రిల్ 9వ తేదీన ముగిసింది. సాధారణంగా పార్టీ కోటాలో సభ్యత్వం ముగిసిన తర్వాత తిరిగి పార్టీ టికెట్‌పైనే వస్తుంటారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను ప్రత్యేకంగా గుర్తించి రాష్ట్రపతి కోటా ద్వారా నేరుగా సభకు పంపడం గమనార్హం. రాజ్యసభ 13వ డిప్యూటీ ఛైర్మన్‌గా ఆయన పనిచేసిన తీరు అమోఘం. క్లిష్టమైన బిల్లుల చర్చ సమయంలో సభలో గందరగోళం నెలకొన్నప్పుడు, ఆయన చూపిన ప్రతిభ, నిష్పక్షపాత నిర్ణయాలు అధికార, ప్రతిపక్షాల మన్ననలు పొందాయి. హరివంశ్ నారాయణ్ సింగ్‌ను మళ్లీ సభకు పంపడం వెనుక కేంద్ర ప్రభుత్వం కొన్ని కీలక వ్యూహాలను రచించినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎగువ సభలో ప్రతిపక్షాల బలం గణనీయంగా ఉన్నప్పుడు, సభను సమర్థవంతంగా నడపగలిగే వ్యక్తుల అవసరం ప్రభుత్వానికి ఉంటుంది. హరివంశ్ ఆ విషయంలో ఇప్పటికే తన సత్తా చాటారు. తాజా నామినేషన్‌తో ఆయన మళ్లీ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికయ్యే అవకాశముంది. నామినేటెడ్ సభ్యుడిగా ఉంటూ ఈ బాధ్యతలు చేపడితే, అది సభకు మరింత గౌరవాన్ని తెస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సీనియర్ జర్నలిస్టుగా హరివంశ్‌కున్న విలువలు, రాజకీయాలకు అతీతంగా ఆయనకు ఉన్న ఆదరణ ప్రభుత్వానికి సానుకూల అంశమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాజకీయాల్లో హుందాతనం తగ్గుతున్న కాలంలో, హరివంశ్ నారాయణ్ సింగ్ వంటి సీనియర్ల సేవలను వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి శుభపరిణామమని తెలిపారు. రంజన్ గొగొయ్ స్థానంలో ఓ అనుభవజ్ఞుడైన పార్లమెంటేరియన్ రావడం సభ గౌరవాన్ని మరింత పెంచుతుందనడంలో సందేహం లేదని పేర్కొన్నారు. హరివంశ్ నారాయణ్ సింగ్ మళ్లీ డిప్యూటీ ఛైర్మన్ బాధ్యతలు చేపడితే.. సభలో చర్చల నాణ్యత మరింత మెరుగుపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

-మొదటిపేజీ తరువాయి

అలాగే జీహెచ్ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచ్ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు. 2017 నుంచి 2021 వరకు 480 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు. నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపారు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు.

# ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీ పై ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రౌడీషీటర్లను పిలిపించి వారికి డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించడంతో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. సీపీ సజ్జనార్ ఆదేశాలతో రౌడీషీటర్లకు డ్రగ్ టెస్టులు నిర్వహించారు. నగరంలో ప్రస్తుతం 1,300 మందికి పైగా రౌడీషీటర్లు ఉన్నారు. వారిలో 250 మందికిపైగా డ్రగ్ టెస్టులు నిర్వహించారు. 190 మందికి గంజాయి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ రౌడీషీటర్లకు గంజాయి ఎక్కడి నుంచి సరఫరా అవుతోంది? దీని వెనుక ఉన్న ప్రధాన ముఠాలు ఎవరు? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాజిటివ్ వచ్చిన వారిని వెంటనే రీహ్యాబిటేషన్ కేంద్రాలకు తరలిస్తూనే, నగరంలో ఈ మత్తు నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. నగర ప్రజల భద్రత కోసం ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని రౌడీషీటర్లందరినీ నిశితంగా గమనిస్తున్న పోలీసులు, వారి ప్రవర్తనలో మార్పులు రావడానికి ప్రధాన కారణం మత్తు పదార్థాలని తేల్చారు. కమిషనరేట్ పరిధిలో సుమారు 1300 మంది రౌడీషీటర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం ఎంతో కష్టపడ్డా

-మొదటిపేజీ తరువాయి

ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం తాను ఎంతో కష్టపడ్డానని, భూమి ఇవ్వాలని రైతుల కాళ్లు మొక్కుతా అని విజ్ఞప్తి చేసినట్లు మాజీ మంత్రి సింగరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పాలమూరు-రంగారెడ్డిలో భాగమైన ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం నేనొక్కడినే 73 సార్లు వెళ్లి రైతులను కలిశానని గుర్తు చేశారు. ప్రతిసారి వెళ్లి రైతులతో ఓపికతో కూర్చొని రైతులకు నచ్చజెప్పాను. ఒక్కో సందర్భంలో రాత్రి 10 అయ్యేది అన్నారు. వలస పోయిన పాలమూరుకు నీళ్లు వస్తే బాగు పడుద్దని, రైతులకు విజ్ఞప్తి చేసి కాళ్లు మొక్కుతానని విజ్ఞప్తి చేసి భూసేకరణ చేయించానని పేర్కొన్నారు. అంత ఓపికగా కూర్చుంటే రైతులు భూములు ఇచ్చారు. అది వదిలేసి నేను భూములు తీసుకుంటా రైతులు ఏంత? వాళ్లు కూర్చొని ఏం చేస్తారు అని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అంటే కుదరదు. ఆయన తాత వచ్చినా రైతుల భూములు లాక్కొని ప్రాజెక్ట్ కట్టలేరన్నారు. లగచర్లలో భూములు తీసుకుంటే రేవంత్ రెడ్డికే లాగులు తడిచేటట్లు చేశారు అక్కడి రైతులు. అలాగే రైతుల తరఫున బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాడుతామన్నారు.

# రోడ్ విస్తరణలో భాగంగా శ్రీదేవి శ్రీలత థియేటర్ ప్రహరీ గోడ కూల్చివేత

రంగారెడ్డిజిల్లా,శేరిలింగంపల్లిఏప్రిల్ 10,(తెలంగాణ పత్రిక)

మియాపూర్ సర్కిల్ 48, పరిధిలో రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, శ్రీదేవి శ్రీలత థియేటర్ ప్రహరీ గోడను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూల్చివేశారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, రహదారులను విస్తరించడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఇంజినీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు. ముందస్తు నోటీసులు



ఇచ్చిన అనంతరం ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం. స్థానికంగా కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నప్పటికీ, అధికారులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. రోడ్డు విస్తరణ



పూర్తయిన తర్వాత ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు..

# నవమహిళా సాధికార కేంద్రంలో యోగ్యత పత్రాల బహుకరణ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10

నవ లిమిటెడ్, పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రం నందు ట్యాలీ డీటీపీ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు యోగ్యత పత్రాల బహుకరణ. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా నవలిమిటెడ్ వ్యవస్థాపకులు డా. దేవినేని సుబ్బారావు పాండ పున్నయ్య కుటుంబ సభ్యులు శారద, రాజేశ్వరి, జ్యోష్న, సునీత, పి. రాజేశ్వరి, నీలిమ, జయశ్రీ, రాణి, రమా దేవినేని విచ్చేశారు. ఈ సందర్భంగా డీటీపీ కోర్సులో శిక్షణ తీసుకున్న సి. హెచ్. చిద్విలాసిని మాట్లాడుతూ మహిళా సాధికార కేంద్రం తమ లాంటి వారికి ఎందరికో ఉచిత శిక్షణ అందిస్తూ ఉపాధి అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు.తను ఈ శిక్షణ అనంతరం హెచ్ ఎఫ్ సి ఎల్ లో నెలకు 12000 వేతనంతో ఎంపిక అయ్యారని తెలిపారు. అతిధుల చేతులమీదుగా ట్యాలీ డీటీపీ యోగ్యత పత్రాలు అందచేసారు. అతిధి జ్యోష్న మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగ ఏదగడానికి నవ కృషి చేస్తుందని,




మహిళలు ఈ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని వినియోగిశీచుకొని భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లాలని తెలిపారు. అనంతరం ఎమ్. శ్రీనివాసరావు, మహిళా సాధికార కేంద్ర ప్రతినిధి మాట్లాడుతూ 1975 లో నవభారత్ సంస్థ ప్రారంభించిన నాటి నుండి సంస్థ అభివృద్ధితో పాటు పరిసర ప్రాంతాలలో మౌలిక వసతులకు ఆనాడే శ్రీకారం చుట్టింది అని తెలిపారు. అందుకు ఉదాహరణ నవభారత్ ఉన్నత పాఠశాలలో సుమారు 10,000 పైగా విద్యార్థులు ఉచిత విద్య అందుకున్నారని, 2010 నుండి హెల్ప్ అనే కార్యక్రమం ద్వారా ఇక్కడి ప్రజలకు మరింత




చేరువయింది దానిలో భాగంగా నవభారత్ కంటి వైద్య శాల నందు పది లక్షలుకు పైగా వైద్యాన్ని 55,000 మందికి పైగా కంటిశస్త్ర చికిత్స లను అందించామని అలాగే '29 'గ్రామాలలో సురక్షిత మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేశామని ఈ మహిళా సాధికార కేంద్రంలో ఇప్పటివరకు 4600 మందికి పైగా వివిధ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్నారని ,తెలిపారు.ఈ కార్యక్రమంలో సి. హెచ్ శ్రీనివాసరావు సి. ఎస్ ఆర్ మేనేజర్,టి. అరుణ, దివ్య, శిరీష విద్యార్థులు పాల్గొన్నారు.

# పోతంగల్ లో ఘనంగా యోగా తరగతి కార్యక్రమం

-యోగ ఇన్స్ట్రక్టర్ డి సతీష్ గౌడ్.

పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10.

పోతంగల్ మండలంలోని ఆరోగ్య కేంద్ర ఆవరణలో యోగా కేంద్రం నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యోగా తరగతి నిర్వహణ యోగ సాధన పై ఇన్స్ట్రక్టర్ డి .సతీష్ గౌడ్ క్లుప్తంగా వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా ప్రణాళిక -- ప్రగతి పాలన 99 రోజుల కార్యాచరణలో భాగంగా హోమియోపతి ,ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిజామాబాద్ జిల్లా లోని పోతంగల్ యోగ కేంద్రంలో యోగా తరగతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆయుష్ డాక్టర్ జయ ప్రకాష్ మాట్లాడుతూ...... "ప్రగతి పాలన అనేది కేవలం మౌలిక సదుపాయాల అభివృద్ధి మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యాభివృద్ధి ఉపయోగపడుతుందన్నారు. ఆయుష్ వైద్యం, యోగా మన సంస్కృతిలో అంతర్భాగం. వీటిని ప్రతి ఇంటికి



చేర్చే బాధ్యత ఆరోగ్య శాఖపై ఉంది" అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆయుష్ వైద్య విధానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. యోగా, ఆయుర్వేదం, హోమియోపతి వంటి సంప్రదాయ వైద్య పద్ధతులు ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు జీవనశైలిని మెరుగుపరుస్తాయని,ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ మెగా ఆయుష్ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు .ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సులభంగా వైద్య సేవలు



అందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ప్రజలందరూ యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయ ప్రకాష్ యోగ ఇన్స్ట్రక్టర్ డి సతీష్ గౌడ్ హిందూర్ జ్యోతి ఆశా వర్కర్లు శారదా సునీత లింగమణి 108 అంబులెన్స్ ఈఎమ్టీ పైలెట్ వినోద్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యం





-జీవన శైలిలో యోగ ఒక భాగంగా అలవర్చుకోవాలి.
-మంత్రి సీతక్క

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 10:

యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, రోజువారి జీవనశైలిలో యోగ ప్రక్రియను ఒక భాగంగా దినచర్య అలవర్చుకోవాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా బండారుపల్లి గిరిజన భవన్ లో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ లో భాగంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానిమాన్ 271వ జయంతిని పురస్కరించుకుని ప్రపంచ హోమియోపతి ( ఆయుష్ డే ) దినోత్సవ యోగ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ యోగా చేయడం ద్వారానే సంపూర్ణమైన ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రజల దినచర్యలో యోగా ఒక భాగంగా అలవర్చుకోవాలని ఉదయం 30 నిమిషాల నుంచి 60 నిమిషాల వరకు యోగ చేయడం ద్వారా శరీరం మెదడు చురుకుగా పనిచేస్తాయని తెలిపారు. పురాతన కాలం నుంచి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. సంపూర్ణమైన ఆరోగ్యం ద్వారా మాత్రమే మనిషి తన ఆశలను ఆశయాలను ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా యోగ దినచర్యగా అవలంబించుకోవడం ద్వారా శరీరానికి మనసుకి ఉపశమనాన్నిస్తుందని పేర్కొన్నారు. ప్రతిరోజూ కనీసం 45-50 నిమిషాల యోగా, వ్యాయామం చేయాలని సూచించారు. దీనివల్ల రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చని తెలిపారు. వ్యాయామంతో పాటు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పేర్కొన్నారు. మంత్రి, కలెక్టర్,



అధికారులు ఆయుష్ సిబ్బంది, క్రీడాకారులు, క్రీడాభిమానులతో కలిసియోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచారు.ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ గోపాలరావు, కౌన్సిలర్లు, మెడికల్ కళాశాల విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌సిఓఏ క్లబ్ నందు మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో మహనీయ సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను 11 ఏప్రిల్ 2026 సాయంత్రం 4 గంటల నుండి రుద్రంపూర్ ఆర్ సి ఓ ఏక్లబ్‌లో ఘనంగా నిర్వహించబడనున్నవి. ఈ సందర్భంగా మహాత్మా పూలే సమానత్వ భావన, విద్యా విస్తరణకు చేసిన అపార సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన విశిష్ట పోరాటాన్ని స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. కావున, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

-రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి.




కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మల్లెపూల మానస, హనుమన్లు రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో వారిద్దరూ మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ఆసుపత్రి నందు వైద్యం చేసుకోవడం జరిగింది. అనంతరం వారు ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు దరఖాస్తు చేసుకోగా వారిద్దరికీ బిల్లు మంజూరు కావడం జరిగింది . మల్లెపూల మానసకు 32వేల రూపాయలు, హనుమాన్లు కు 40 వేల రూపాయలను రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి సహాయ నిధి కింద బిల్లు మంజూరు చేసినందుకు రాష్ట్రం ముఖ్యమంత్రి వెనుముల రేవంత్ రెడ్డికి రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డికి మా కుటుంబం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు మాజీ ఏఎంసి డైరెక్టర్ కోటగిరి సుదర్శన్ స్థానిక నాయకుడు ఇట్టే గంగారం బాన్సువాడ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 11 గ్రామాలకు నిధులెక్కడ?

-ఎమ్మెల్యే తీరుపై రసమయి ధ్వజం



ఇల్లంతకుంట, ఏప్రిల్ 10 తెలంగాణ పత్రిక

ఉపాధి హామీ పథకం నిధులు ఎవరైనా వ్యక్తిగత జాగీరు కాదని, ప్రజలకు రావాల్సిన హక్కు అని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. ఇల్లంతకుంటలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మండలంలోని 35 గ్రామపంచాయతీలకు గాను కేవలం 24 గ్రామాలకు మాత్రమే నిధులు మంజూరు చేసి, మిగతా 11 గ్రామాలను పక్కన పెట్టడం అన్యాయమని విమర్శించారు. ప్రతి గ్రామానికి ఉపాధి హామీ కింద నిధులు రావాల్సి ఉన్నప్పటికీ, కొందరు సర్పంచ్‌లను ఉద్దేశపూర్వకంగా వివక్షకు గురి చేస్తున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్‌కు చెందిన సర్పంచ్‌లకు నిధులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని, అధికారులపై ఒత్తిడి తెచ్చి ఈ విధానాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ మారాలని సర్పంచ్‌లను బెదిరించడం సరికాదని అన్నారు.మిగతా గ్రామాలకు వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ, అవసరమైతే కలెక్టర్‌ను కలుస్తామని, కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ప్రజలపై వివక్ష కొనసాగితే ఆందోళనలు తప్పవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శిస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో వివక్ష లేకుండా అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు.ఈ సమావేశంలో సర్పంచ్‌లు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ గూటిలో జీవన్ రెడ్డి రాజకీయ చక్రం తిప్పగలడా?

జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 10, (తెలంగాణ పత్రిక)



మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి ఎర్రవెల్లిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలవడం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామంగా మారింది. నాలుగు దశాబ్దాల పాటు కాంగ్రెస్‌లో కీలక పాత్ర పోషించిన జీవన్ రెడ్డి ఇప్పుడు బీఆర్ఎస్ వైపు అడుగులు వేయడం రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశంగా విశ్లేషకులు చూస్తున్నారు. జీవన్ రెడ్డికి ఉన్న విస్తృత అనుభవం, పరిపాలనా అవగాహన, విభిన్న వర్గాలతో ఉన్న సంబంధాలు బీఆర్ఎస్‌కు వ్యూహాత్మకంగా ఉపయోగపడవచ్చు. ముఖ్యంగా ఎన్నికల వ్యూహాలు, నాయకత్వ సమన్వయంలో ఆయన పాత్ర ప్రాధాన్యత సంతరించుకునే అవకాశం ఉంది. అయితే కేసీఆర్ ఇలాకాగా గుర్తింపు పొందిన ప్రాంతాల్లో ఇప్పటికే బీఆర్ఎస్‌కు బలమైన కేడర్, స్థిరమైన ఓటు బ్యాంక్ ఉండటం వల్ల కొత్తగా వచ్చిన నాయకుడు వెంటనే ప్రభావం చూపడం అంత సులభం కాదని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అదనంగా, స్థానిక నాయకత్వం, అంతర్గత పోటీలు, సమీకరణాలు కూడా జీవన్ రెడ్డి ప్రభావాన్ని నిర్ణయించే కీలక అంశాలుగా మారనున్నాయి. ఒకవైపు ఆయన అనుభవం పార్టీకి బలం అయితే, మరోవైపు ఇప్పటికే ఉన్న నాయకులతో సమన్వయం సవాల్‌గా మారే అవకాశం ఉంది. మొత్తానికి, జీవన్ రెడ్డి కేసీఆర్ గూటిలో ఎంతవరకు రాజకీయ చక్రం తిప్పగలడన్నది తక్షణం కంటే మధ్యకాలంలోనే స్పష్టమయ్యే అంశమని విశ్లేషకులు భావిస్తున్నారు. రానున్న రోజుల్లో ఆయన పాత్ర, బాధ్యతలు, పార్టీ లోపలి స్థానం ఈ ప్రశ్నకు సమాధానం చెప్పనున్నాయి.

## భిక్కనూరు మండల పరిషత్ కార్యాలయంలో ఆర్టీఐ రికార్డుల తనిఖీ



భిక్కనూరు ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇ-పంచాయతీ నిధుల వినియోగానికి సంబంధించిన రికార్డులను సమాచార హక్కు చట్టం - 2005 ప్రకారం ఆర్టీఐ ప్రతినిధి బుర్ల శ్రావణ్ కుమార్ గురువారం పరిశీలించారు. గత నాలుగు ఏళ్లుగా మండలంలోని ఇ-పంచాయతీ విభాగాలకు వచ్చిన నిధులు,వాటిని ఏయే పనులకు ఎంతమేర ఖర్చు చేశారనే వివరాలను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అధికారుల ముందస్తు అనుమతితో కార్యాలయానికి చేరుకున్న ఆయన,రికార్డులను పరిశీలించి కీలక సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులకు ప్రభుత్వ పాలనలో పారదర్శకతను కోరే హక్కు ఉందని గుర్తుచేశారు. "ప్రజా ధనాన్ని ప్రభుత్వం ఏ విధంగా, ఏ అవసరాల కోసం వినియోగిస్తోందో తెలుసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత మరియు హక్కు. ఈ ఉద్దేశంతోనే ఇ-పంచాయతీ నిధుల వివరాలను పరిశీలించడం జరిగింది." అని ఆయన పేర్కొన్నారు. పాలనలో జవాబుదారీతనం పెంచేందుకు సమాచార హక్కు చట్టం ఒక ఆయుధంలా పనిచేస్తుందని, ప్రజలు తమ పరిధిలోని అభివృద్ధి పనులపై అవగాహన కలిగి ఉండాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ క్రమంలో మండల పరిషత్ సిబ్బంది నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి.. అల్పాహారం తిన్న జిల్లా కలెక్టర్

-పెద్దూర్ లో ఉన్న కేజీబీవీ ఆకస్మిక తనిఖీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 10, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని(కేజీబీవీ) జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం విద్యార్థులకు అల్పాహారం ఇచ్చే సమయం కావడంతో జిల్లా కలెక్టర్ ముందుగా మెనూ చార్ట్ పరిశీలించారు. నేరుగా డైనింగ్ రూమ్ వద్దకు చేరుకొని.. ప్లేట్ తీసుకుని విద్యార్థులతో కలిసి టిఫిన్ చేశారు.మెనూ ప్రకారం భోజనం, ఇతర ఆహార పదార్థాలు ఇస్తున్నారా అని ఆరా తీశారు. వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. చదవడం, రాయడం, ప్రణాళిక సిద్ధం చేసుకోవడం తదితర అంశాలపై విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచనలు చేశారు. మంచిగా చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం







-ఇప్ప పువ్వు , తేనె సేకరణతో మహిళా సంఘాలకు మెరుగైన ఉపాధి.
-మంత్రి సీతక్క.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 10:

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,ఇప్ప పువ్వు , తేనె సేకరణతో మహిళా సంఘాలకు మెరుగైన ఉపాధి లభిస్తుందని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.రశుక్రవారం ములుగు జిల్లా సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని అన్నారం గ్రామంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 15 లక్షల రూపాయల సి ఆర్ ఆర్ నిధుల తో చేపట్టనున్న అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులకు, అంకంపల్లి గ్రామంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఐటిడిఎ నిధులు సుమారు 83 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి అంకంపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు. అదే గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లకు రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేశారు. పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పట్టాలను పంపిణీ చేశారు. స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి మౌలిక సదుపాయాల కల్పన పలు అంశాలపై అంగన్వాడి చిన్నారులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మారుమూల ప్రాంతాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. అంకంపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసి పైలట్ ప్రాజెక్ట్ ద్వారా అన్ని మౌలిక వస్తువులు కల్పిస్తూ మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయని, గతంలో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారని ప్రజలకు రవాణా సౌకర్యాలను కల్పించడం కోసం ఆర్ అండ్ బి రోడ్డు నుంచి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని అత్యంత నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రోడ్డు పనులు చేపట్టాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. గూడు లేని ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో ములుగు నియోజకవర్గానికి 5000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం రెండో విడతను ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా స్థానిక ఉత్పత్తులైన ఇప్ప పువ్వు తేనె సేకరణ వంటి పనులను చేపట్టడం ద్వారా మహిళలకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని పేర్కొన్నారు. పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని, మెనూలో ఎటువంటి లోపాలు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పంచాయతీ రాజ్ టి ఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, చైర్మన్లు, డైరెక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మన ఇసుక వాహనం విధానాన్ని వినియోగించుకోవాలి

-నిర్మాణదారులు మన ఇసుక వాహనం వెబ్సైట్, అప్లికేషన్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, తెలంగాణ పత్రిక



రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వం ఇసుక తరలింపులో పారదర్శకత కోసం అమలు చేస్తున్న మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానాన్ని గృహ, ప్రభుత్వ పనుల నిర్మాణాదారులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం, మొబైల్ అప్లికేషన్, ఇసుక బుకింగ్స్ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మైనింగ్ అధికారి, తహసీల్దార్లు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారితో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం, మొబైల్ అప్లికేషన్ ఎన్ని బుకింగ్స్ వచ్చాయి అనే అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సెంటర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన మన ఇసుక వాహనం వెబ్సైట్, అప్లికేషన్ లో ఇందిరమ్మ ఇండ్లు, సొంత గృహ, ప్రభుత్వ పనుల నిర్మాణాదారులు జిల్లాలోని 15 ఇసుక రీచ్ ల నుంచి ఇసుక బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. నిర్ణీత పత్రాలు జత చేసి.. ఆన్లైన్ విధానం ద్వారా సులభంగా బుకింగ్ చేసుకునే వీలు ఉందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇసుక తరలింపులో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం నుంచి ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేస్తున్నామని వివరించారు. మన ఇసుక వాహనం విషయమై సమాచారం, వివరాలు తెలుసుకునేందుకు టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉందని, 040-23120421/ 83339 23732 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు. అలాగే మెయిల్ ఐడీ helpdesk.tsmiv@cgg.gov.in ఉందని తెలిపారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అధికారి జారీ చేసిన ధృవపత్రం జత చేయాలని, ఇతర ఇంటి నిర్మాణానికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి లేదా సంబంధిత అధికారి జారీ చేసిన ఇంటి నిర్మాణ అనుమతి పత్రాలు, ప్రభుత్వ పనులకు సంబంధిత కార్య నిర్వహణ ఇంజనీర్ జారీ చేసిన అనుమతి పత్రం జత చేయాలని సూచించారు. నిర్మాణదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఇసుక రీచ్ ఆఫీసర్ తమ ఆన్లైన్ లాగిన్లోకి వచ్చిన ఇసుక బుకింగ్స్ ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలని, ఇసుక తరలించేందుకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ పనుల కోసం ఆయా నిర్మాణదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేలా ఇంజనీర్లు సూచనలు చేయాలని సూచించారు. ప్రతి నిర్మాణ పనికి ఇసుక కోసం ఆన్లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లల మృతికి కారణమైన నిందితుడు అరెస్ట్

-14 ఏళ్లుగా పరారీలో ఉన్న నిందితుడికి రిమాండ్
-జిల్లా ఎస్పీ మహేష్ బి. గిత్తే

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామానికి చెందిన బోయిని ఆంజనేయులు (27), తండ్రి బాల నరసయ్య, 2007 సంవత్సరంలో భాగ్యలక్ష్మిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు శ్రీనిధి (5 సంవత్సరాలు), నైపుణ్య (2 సంవత్సరాలు) ఉన్నారు. 2012లో భాగ్యలక్ష్మి మూడవసారి గర్భవతిగా ఉన్న సమయంలో మళ్లీ అమ్మాయి పుడుతుందనే అనుమానంతో భర్త ఆంజనేయులు, అత్తమామలు కలిసి ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించారు. ఈ వేధింపులను తట్టుకోలేక భాగ్యలక్ష్మి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనపై 2012లో ఆంజనేయులుపై కేసు నమోదు చేయగా, అప్పటి నుంచి అతను పరారీలో ఉన్నాడు. న్యాయస్థానం అతనిపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. జిల్లా టాస్క్‌ఫోర్స్ మరియు ముస్తాబాద్ పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాలతో హైదరాబాద్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులకు ఎల్లవ్వ కృతజ్ఞతలు భాగ్యలక్ష్మి తల్లి ఎల్లవ్వ తన కూతురు, మనవరాళ్ల మృతికి కారణమైన నిందితుడిని పట్టుకోవాలని గత 13 సంవత్సరాలుగా న్యాయం కోసం పోరాడుతున్నానని తెలిపారు. ఈ నెల 6వ తేదీన జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కేవలం మూడు రోజుల్లోనే నిందితుడిని అరెస్ట్ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసుల తక్షణ స్పందనకు, నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్, ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# క్యాంటీన్‌లో మిల్లెట్స్ వంటకాలు అందుబాటులోకి తేవాలి







-సిరిధాన్య వంటకాల ప్రోత్సాహం క్యాంటీన్‌లో మిల్లెట్స్ వంటకాలు అందుబాటులోకి తేవాలి.
-కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10

ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలను స్వయంగా పరిశీలించారు. క్యాంటీన్ ద్వారా తయారవుతున్న ఆహార పదార్థాల వివరాలను నిర్వహణ సిబ్బందిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, కార్యాలయాలకు విచ్చేసే ఉద్యోగులు, ప్రజలకు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా సిరిధాన్యాలు (మిల్లెట్స్)తో తయారుచేసిన ఇడ్లీ, దోశ వంటి ఆరోగ్యకరమైన వంటకాలను క్యాంటీన్‌లో అందుబాటులోకి తేవాలని సూచించారు. క్యాంటీన్ నిర్వహణ విధానంపై వివరాలు సేకరించి, ఎన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. క్యాంటీన్‌లో నాణ్యమైన, తాజా ఆహార పదార్థాలనే విక్రయించాలని, శుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ పర్యటన సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు. మహిళా సంఘాల ద్వారా తయారుచేసిన వివిధ ఆహార పదార్థాలను రుచి చూసి, మహిళల స్వయం ఉపాధి అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

-సన్నబియ్యం పంపిణీ పరిశీలన



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్ లో ఉన్న చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి.. ఆన్లైన్ లో లబ్దిదారుల వివరాల నమోదు .. సన్న బియ్యం పంపిణీని పరిశీలించారు. ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేయాలని ఇప్పటికే అన్ని చౌక ధరల దుకాణాలకు అందించింది. ఈ సందర్భంగా పలువురు రేషన్ కార్డుల లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఇప్పటిదాకా ఎందరు లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకువెళ్ళారు? పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రేషన్ డీలర్ ను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. పరిశీలనలో సిరిసిల్ల డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# భూ భారతి, సాదాబైనామా, వెట్ ల్యాండ్స్, డీమ్డ్ ఫారెస్ట్ అంశాలపై రెవెన్యూ, అటవీ శాఖ, నీటి పారుదల, సర్వే అధికారులతో సమీక్ష

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, తెలంగాణ పత్రిక

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా భూభారతి, సాదా బైనామా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భూ భారతి, సాదాబైనామా, వెట్ ల్యాండ్స్, డీమ్డ్ ఫారెస్ట్ అంశాలపై రెవెన్యూ, అటవీ శాఖ, నీటి పారుదల, సర్వే అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలో శుక్రవారం జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. భూ భారతి, సాదాబైనామా కింద వచ్చిన అర్జీలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాలు, రెండు మున్సిపాలిటీల పరిధిలో ఉన్న చెరువులు, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు వెట్ ల్యాండ్స్ కిందకు వస్తాయని వివరించారు. రెవెన్యూ అధికారులు, సర్వే శాఖ, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా చెరువులు ఏ సర్వే నంబర్ లో ఉన్నాయి? వాటి విస్తీర్ణం, వాటి సరిహద్దులు గుర్తించాలని ఆదేశించారు. గ్రామాల్లో రెవెన్యూ శాఖకు సంబంధించిన నిరుపయోగ భూముల్లో డీమ్డ్ ఫారెస్ట్ కింద అటవీ శాఖ అధికారులు అభివృద్ధి చేస్తారని తెలిపారు. తహసీల్దార్లు తమ పరిధిలోని చౌక ధరల దుకాణాలను తనిఖీ చేయాలని, త్వరలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తనిఖీ చేసి ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జిల్లా సర్వే అధికారి శ్రీనివాస్, నీటి పారుదల శాఖ అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ముధోల్: 10ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలో వివిధ అనారోగ్య కారణాలతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకున్న లబ్ది దారులకు మంజూరైన చెక్కులను బీజేపీ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కోసం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అనారోగ్య కారణాలతో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే మంజూరయ్యేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. దీంతో ఎస్. పీరాజీ రూ. 40500, ఇర్ఫాన్ బేగం రూ. 1500, హరి ప్రతిభ రూ. 7000, ఊరేకర్ సురేఖ రూ. 13500, ఎస్. సంజయ్ రూ. 90000,సంజయ్ రూ. 166250, ఖలీద్ హైమద్ ల కు మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తాటివార్ రమేష్, మోహన్ యాదవ్, వర గంటి జీవన్, సంగోల్ల సాయి నాథ్ తో పాటు తదితరులున్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య ఉత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో యోగాపై అవగాహన కార్యక్రమం






-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, తెలంగాణ పత్రిక

రోజూ యోగా సాధన చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆయుష్ విభాగం ఇతర శాఖల సంయుక్త భాగస్వామ్యంతో యోగాపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం యోగా గురువు యోగాసనాలు వేయించి, ధ్యానం చేయించారు ధ్యానం, యోగాసనాలతో కలిగే లాభాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12 వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రోగ నిర్ధారణ పరీక్షలు, వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపడుతున్నామని వెల్లడించారు. మన దేశంలో పతంజలి యోగాను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ రోజూ అరగంట నుంచి గంట సమయం పాటు వ్యాయామం, యోగా సాధన చేయాలని పిలుపునిచ్చారు. దీంతో శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. దీంతో రోజు వారి పనితీరు, వృత్తి నిర్వహణకు ఉపయోగపడుతుందని తెలిపారు. యోగా జీవితంలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నో శారీరక రుగ్మతలు యోగాసనాలు, ధ్యానం సాధనతో దూరమవు తాయని చెప్పారు. యోగా అంటే జీవన విధానమని పేర్కొన్నారు. యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం ఇతర అన్ని వివరాలతో ఆన్లైన్లో కూడా ఎన్నో వీడియోలు, గురువుల ద్వారా నేర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్ కేంద్రాల్లో వీటిపై అవగాహన, శిక్షణ అందిస్తారని వెల్లడించారు. వైద్యులు చికిత్స, మందులతో పాటుగా యోగాసనాలు, ధ్యానం, ప్రాణాయామంతో ఎన్నో ఉపయోగాలు అని ఉన్నాయని చెబుతున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఆయుష్ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ముఖ్య అతిథులను సన్మానించారు. కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, డీవైఎస్ఓ రాందాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# డిటియు క్యాలెండర్ ఆవిష్కరణ




మణుగూరు, ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక)

ధర్మా టీచర్స్ యూనిటీ (డిటియు) రాష్ట్ర కన్వీనర్ సుంకర శ్రీనివాస్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో డిటియు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం డిటియు జిల్లా కన్వీనర్ ఎం వేణు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. మణుగూరు మండల విద్యాధికారి స్వర్ణ జ్యోతి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ వేణు మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మరియు అగ్రకులాలకు చెందిన ప్రజాస్వామ్యవాద ఉపాధ్యాయులను ఐక్యంగా కలుపుకొని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. విద్యను ప్రజాస్వామ్యబద్ధం చేయాలన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురువైన ప్రొఫెసర్ జాన్ డ్యూయీ ఆలోచనలను ఆదర్శంగా తీసుకొని, సామాజిక పరివర్తన పితామహులు మహాత్మ జ్యోతిరావు పూలే, మాత సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా డిటియు ఏర్పాటు చేయబడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎంపీ మస్తానయ్య, వెంకన్న, లింగంపల్లి దయానంద్, కళ్యాణ్ కుమార్, కోటేష్, సోనీ పాల్గొన్నారు.

# ఈ నెల 20 నుంచి ఓపెన్ స్కూల్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలు ప్రారంభం



కొత్తగూడెం, ఏప్రిల్ 10:(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహిస్తున్న ఎస్సెస్సీ (పదో తరగతి), ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ రావు తెలిపారు. జిల్లాలో ఈ నెల 20వ తేదీ నుంచి ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 5 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పదో తరగతికి 1045 మంది, ఇంటర్మీడియట్‌కు 1196 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించబడతాయి. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, వైద్యం, విద్యుత్ తదితర సదుపాయాలు కల్పించారు. విద్యార్థులు హాల్ టికెట్లు అధికారిక వెబ్‌సైట్ http://www.telanganaopenschool.org ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అలాగే వాట్సాప్ (8096958096) ద్వారా కూడా పొందవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, అన్ని నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాలకు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు.

## మల్లారెడ్డిపేటలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం స్థల పరిశీలన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పరిధిలోని భీముని మల్లారెడ్డిపేట గ్రామంలో నూతనంగా మంజూరైన విద్యుత్ ఉపకేంద్రం (సబ్‌స్టేషన్) నిర్మాణానికి అధికారులు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. సిరిసిల్ల డివిజనల్ ఇంజనీర్ (డి.ఈ) ఎన్. అంజయ్య నేతృత్వంలో ఏడీఈ శ్రీనివాస్, ఏఈ ఆనంద్, గంభీరావుపేట డైరెక్టర్ జి. నారాయణరావు, సర్పంచ్ మహేష్ ఉపసర్పంచ్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.ఈ అంజయ్య మాట్లాడుతూ.. రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ లోడ్‌కు అనుగుణంగా, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యంగా ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల భీముని మల్లారెడ్డిపేటతో పాటు శ్రీగాద, రామాంజపూర్ గ్రామాల్లో లో-వోల్టేజ్ సమస్యలు తొలగిపోతాయని, నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్పీడీసీఎల్ ద్వారా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజేందర్ కాంగ్రెస్ నాయకులు శెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో పోశం పక్వాడ పక్షోత్సవం

వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడి టీచర్లు ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన పోషణ్ పక్వాడ పక్షోత్సవం శుక్రవారం నిర్వహించారు అంగన్వాడి కేంద్రానికి వచ్చే గర్భిణీలు పాలిచ్చే తల్లులకు ప్రత్యేకంగా జీరో నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు పోషకాహారం ఎదిగే పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహార అందించాలని సూచించారు జంకు ఫుడ్డు పూర్తిగా మానేయాలని అన్నారు ఆకుకూరలు సీజన్లో దొరికే పండ్లు ఆకుపచ్చగా పసుపు పచ్చగా ఉండే ఆకు కూరగాయలను ఎక్కువగా పిల్లలకు ఇవ్వాలని సూచించారు పిల్లల ఎదుగుదలలో సమస్యలు ఉన్నట్లయితే సరైన ఎత్తుకు తగిన బరువు వయసుకు తగిన ఎత్తు లో ఏమైనా లోపాలుంటే ప్రతినెల అంగన్వాడి కేంద్రంలో బరువు ఎత్తులు తీసి తక్కువ బరువుతో ఉంటే వారికి బాలామృతం ప్లస్ ఇవ్వటం జరుగుతుందని సూచించారు గ్రామంలోని ప్రతి ఇంటికి పోషణ పక్వాడ సమాచారం అందించే విధంగా కృషి చేస్తామన్నారు పోషణ్ బి లాంటివి నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నారుల తల్లిదండ్రులు ఏఎన్ఎం ఆశ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిసన్ రాష్ట్ర జేఏసీ నిరవధిక సమ్మె

- విద్యుత్ సర్కిల్ కార్యాలయం వద్ద కార్మికుల ఆందోళన
- న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి జిల్లా అధ్యక్షులు వరుణ్ గౌడ్

ఆత్మకూర్, ఏప్రిల్ 10: (తెలంగాణ పత్రిక):



ఆర్టిసన్ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు హన్మకొండ విద్యుత్ సర్కిల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె మూడో రోజు కూడా ఉద్రిక్త వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న కార్మికులను ఉద్దేశించి హనుమకొండ జిల్లా అధ్యక్షులు బూర వరుణ్ గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అన్‌మాన్ కార్మికులు, ఆర్టిసన్ కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో, స్థిరత్వం లేకుండా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వీరి సేవలను గుర్తించి, వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2004లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ శాఖలో పనిచేస్తున్న 7,114 మంది కార్మికులను రెగ్యులర్ ఉద్యోగుల్లో విలీనం చేసి వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పించిందని గుర్తు చేశారు. అదే విధంగా ప్రస్తుతం పనిచేస్తున్న అన్‌మాన్ మరియు ఆర్టిసన్ కార్మికులను కూడా వారి విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ చేసి విద్యుత్ శాఖలో విలీనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు విద్యుత్ శాఖ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారికి సరైన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం సానుకూలంగా స్పందిస్తున్నప్పటికీ ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. మా యొక్క న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో పలువురు కార్మిక సంఘాల నాయకులు, ఆర్టిసన్ కార్మికులు, అన్‌మాన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. కార్మికుల నినాదాలతో విద్యుత్ సర్కిల్ కార్యాలయం ప్రాంగణం మార్మోగింది.

# వేదిక్ మాథ్స్ అబాకస్ లు గణితం పట్ల భయాన్ని తొలగిస్తాయి

తహసిల్దార్ గంగాధర్ కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10.



నేటి సమాజంలో విద్యార్థులు గణితం సబ్జెక్టు పట్ల భయాందోళనలు ఎదుర్కొంటున్నారని వాటిని తొలగించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని కోటగిరి తాసిల్దార్ గంగాధర్ అన్నారు .శుక్రవారం కోటగిరి మండల కేంద్రంలో ఏఎస్ ఫంక్షన్ హాల్ లో హైదరాబాద్ ఎంటిఎస్ అబాకస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించారు అబాకస్ వేదిక్ మ్యాస్ పరీక్షలను నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఏ లాంటి పరికరాలు లేకుండా విద్యార్థులు గణితంలో ప్రతిభను చూపడం అభినందనీయమన్నారు వేదిక్ మ్యాస్ అబాకస్లు భవిష్యత్తులో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు ఈ ప్రతిభా పరీక్షలలో ప్రతిభను చూపున విద్యార్థులను ఆయన అభినందించారు గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి వాటిని నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు పట్టణ ప్రాంతాలలో వేలాది రూపాయలు వెచ్చించిన విద్యార్థులకు ఇలాంటి పోటీ పరీక్షలకు సిద్ధం చేయరని గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి వాటిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు అబాకస్ వేదిక్ మ్యాస్ పరీక్షలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ప్రశంసా పత్రాలు మెడల్స్ అందజేసి అభినందించారు పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో బోధన్ విజ్ఞాన్ నవోదయ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు వివేక్ శ్రీ వేద హై స్కూల్ కరస్పాండెంట్ తెల రవికుమార్ ప్రిన్సిపల్ తెల్ల అక్షర ఉపాధ్యాయ బృందం రేష్మ నఫీజ్ చంద్రకళ సాయి పవన్ రమేష్ నాగరాజు సంగీత సునీత అబాకస్ వేదిక్ మ్యాథ్స్ ఉపాధ్యాయులు భరత్ సుప్రియ రమ్య సంగీత తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ ఫిస్ రేట్ కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

-3వరోజు ఆర్టిజన్ల సమ్మెలో పాల్గొన్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 10:(తెలంగాణ పత్రిక):-.



పోరాటాలు చేయటం వల్లనే పాలకులు దిగివస్తారని ఇది చారిత్రక సత్యమని గతంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం గాని, తెలంగాణ సాధన ఉద్యమాలు రుజువు చేశాయని పోరాటం న్యాయం జరిగే వరకూ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. గత మూడు రోజులుగా స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న సమ్మెకు శు క్రవారం నాడు జూలకంటి మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నాడు జరిగిన అన్ని ఉద్యమాలలో పాల్గొని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేడు విస్మరించాలని విమర్శించారు. విద్యుత్ సంస్థ లాభాల్లో నడవడానికి ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న14 గంటల పని విధానమే అందుకు నిదర్శనం అన్నారు. కార్మికులు కోరుతున్నది గొంతెమ్మ కోరికలు కావని అనువార్యంగా వారి డిమాండ్లను అంగీకరించి సమ్మె విరమింప చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 23 వేల పైగా ఆర్టిజన్ కార్మికులు పనిచేస్తున్నారని వీరందరినీ రెగ్యులర్ చేస్తామని గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని అది నేటికీ అమలు కాకపోవడం దురదృష్టకరం అని అన్నారు. ఆర్టిజన్లు చేస్తున్న సమ్మెకు ప్రజాదరణ ఉందని దీన్ని గమనించి ప్రభుత్వం దిగివచ్చి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గబ్బికార్ మల్లేష్, గౌతమ్ రెడ్డి, మంగారెడ్డి, రవి నాయక్, సైదులు, అదేవిధంగా ఆర్టిజన్ నాయకులు అశోక్, మధు, ఆనంద్, షఫీ ఖాన్, దేవేందర్ రెడ్డి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11న జ్యోతిరావు పూలే, 14వ తేదీన అంబేద్కర్ జయంతి లను జయప్రదం చేయాలి

-బీసీ నేత ధనుంజయ నాయుడు

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 10:(తెలంగాణ పత్రిక):-



ఈనెల 11వ తేదీన సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే 199వ జయంతిని అలాగే ఇదే నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతిని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వాడవాడల ఘనంగా నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బీసీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రోజు ఆయన నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని బీసీ భవన్ నుంచి బీసీ హక్కుల సాధన సమితి నాయకులు చిలకరాజు శ్రీనివాస్ యుగంధర్ లతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ కుల దురహంకారంతో బడుగు బలహీన వర్గాలను చదువుకోనీయకుండా అడ్డుకుంటున్న నాటి మనుధర్మవాదులు చేస్తున్న కుటిలయత్నాలను ఎదుర్కొని వెనుకబడిన ప్రాంతాలలోని చిన్నారులకు ముఖ్యంగా బాలికలకు విద్యను అందించడం కోసం పూలే దంపతులు చేసిన మహోన్నతమైన త్యాగాన్ని నేటి తరాలకు తెలియచెప్పాలని అలాగే భారత రాజ్యాంగ నిర్మాణం కొరకు ప్రపంచంలోని అనేక దేశాలు తిరిగి ఆయా దేశాల స్థితిగతులను భౌగోళిక పరిస్థితులను జీవన విధానాలను అధ్యయనం చేసి భారతదేశంలో ఉన్న కులాల మతాలను ప్రాంతాలను వెనుక బాటు తనాన్ని అన్నిటిని గమనంలో ఉంచుకొని తయారు చేసిన భారత రాజ్యాంగంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించిన అంబేద్కర్ మహాశయుని జయంతి కార్యక్రమాలను వేదికగా చేసుకొని ఈ తరం యువతకు దేశభక్తిని ఓటు ఒక విలువని చదువు యొక్క విలువని అగ్రవర్ణాల దాస్తీకాలను స్వాతంత్రం వచ్చి 8 దశాబ్దాలు కావస్తున్నా నేటికీ సాటి మనిషి మీద తోటి మనిషి చేస్తున్న దౌర్జన్య కాండల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారిని చైతన్యం చేయాల్సిన బాధ్యత మాన అందరిపై ఉన్నదని అట్టి మహాత్కార్యానికి మహనీయుల జయంతులను వేదికగా చేసుకొని ముందుకు సాగాలని ఆయన అన్నారు.

## ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

తెలంగాణ పత్రిక , సూర్యాపేట, ఏప్రిల్ 10

చివ్వేంల మండలంలోని వల్లభపురం గ్రామంలో ఐకేపీ (IKP) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించుకోవడం వల్ల నష్టాలు తగ్గి లాభాలు పెరుగుతాయని పేర్కొన్నారు. వల్లభపురం పరిసర గ్రామాల రైతులకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, సమయానికి ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రైతులు తమ వరి ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచి తీసుకురావాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం ఇలాంటి కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయని సర్వోత్తమ్ రెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో , చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, మాజీ సర్పంచ్ మొగదాల లక్ష్మణ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బానోతు వెంకటి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజాద్ అలి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ వాణిజ్య సెల్ చైర్మన్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, సేవదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చెంచల నిఖిల్, నారాయణ ప్రవీణ్ రెడ్డి, నాగు నాయక్, మద్దెబోయిన శ్రీనివాస్, వాజిద్ మియా, ఐకేపీ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి కరపత్రం ఆవిష్కరణ ఘనంగా నిర్వహణ

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 10

ప్రపంచ మేధావి, మానవ హక్కుల పరిరక్షకుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని ఈరోజు జగిత్యాల జిల్లా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, అంబేద్కర్ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, సమాన హక్కుల సాధనకు జీవితాంతం పోరాడిన మహనీయుడని, భారతదేశానికి సమగ్రత, సమానత్వం, న్యాయం అనే మూల సూత్రాలను ప్రతిబింబించే గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తిత్వమని కొనియాడారు. కులవ్యవస్థ నిర్మూలన, సామాజిక న్యాయం సాధనలో ఆయన చేసిన సేవలు శాశ్వతంగా స్ఫూర్తి దాయకమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాల భాగంగా, జగిత్యాల అంబేద్కర్ చౌరస్తా ఆర్డీఓ కార్యాలయం పక్కన జరగనున్న మహాసభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాలు, మండలాల నుండి పూలే అంబేద్కర్ వాదులు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా అంబేద్కర్ ఆలోచనలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సమాన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ జిల్లా కన్వీనర్లు ఎర్ర రమేష్, ఏనుగంటి రాజేశం ఓరుగంటి చంద్రశేఖర్, దాసరి సతీష్ కుమార్, మద్దెల నారాయణ, చిత్తరి ప్రభాకర్, కడమంచ కమలాకర్, కంటే అంజయ్య, గౌరవ సలహాదారులు దుమాల రాజ్ కుమార్, నక్క విజయ్ కుమార్, నల్ల శ్యామ్, బిరుదుల లక్ష్మణ్ అడ్వకేట్, ధారా రమేష్ బాబు, దూమల గంగారాం, బోనగిరి దేవయ్య, బెజ్జంకి సతీష్, ముదిగం రాజేందర్, గోడిసెల అశోక్ రాజ్, దూమాల గంగాధర్, బంగారు దీపక్ ,బోనగిరి కిషన్, మోర్తాటి రాజశేఖర్ , మెరుగు లక్ష్మణ్ ,వన తడుపుల మహాతేజ ,ఎర్ర రాజశేఖర్, కుసుమ సాయికిరణ్ పాల్గొన్నారు.



## గ్యాస్ సిలిండర్ల గురించి ప్రజలు అధైర్య పడొద్దు

**-తొర్రూరు తాసిల్దార్ గడీల శ్రీనివాస్.**
**-పట్టణ కేంద్రంలోని భారత్ గ్యాస్ గోదాం ను తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ.**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి ఏప్రిల్ 10

తొర్రూరు ప్రాంత పరిధిలోని ప్రజలు గ్యాస్ సిలిండర్ల గురించి అధైర్య పడద్దని గ్యాస్ గోదాంలో అందరికీ సరిపడా స్టాకు ఉందని తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని దుబ్బ తండాలో ఉన్న భారత్ గ్యాస్ గోదామును తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్యాస్ ఏజెన్సీ వారితో ఉన్న స్టాకు వివరాలు పంపిణీ చేసే ట్రాలీ ఆటోల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరు ప్రాంత ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని అందరికీ సరిపడా గ్యాస్ సిలిండర్లు స్టాకు ఉన్నాయని తెలిపారు. గ్యాస్ కోసం లబ్ధిదారుడు బుక్ చేసుకున్న పది రోజులలో కచ్చితంగా గ్యాస్ ఏజెన్సీ వారు ఇంటికి తీసుకువచ్చి ఇస్తారని అన్నారు. గ్యాస్ సిలిండర్ దొరకదేమో అనే అపోహలకు పోయి ముందస్తుగా గ్యాస్ కార్యాలయానికి వెళ్లి ఏజెన్సీ వారిని మీరు ఇబ్బందులు పడొద్దని ప్రజలకు సూచించారు. గురువారం బుధవారం రెండు రోజులు ర్యాలీ ఆటోల ప్రాబ్లంతో కొంత పంపిణీ జాప్యం జరిగిన మాట వాస్తవమేనని ప్రస్తుతం ఇతర ఆటోలను డ్రైవర్లను మాట్లాడి గ్యాస్ సిలిండర్ల పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాప్యం లేకుండా బుక్ చేసుకున్న 8 రోజుల నుండి పది రోజుల వ్యవధిలో ఇంటి వరకు తీసుకొచ్చి పంపిణీ చేస్తారని అన్నారు. ఈ తనిఖీలలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిన్ని వెంకటేష్, జిపిఓ విజయ్ కుమార్, భారత్ గ్యాస్ కార్యాలయ సిస్టం ఆపరేటర్ సునీల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మక్కల కొనుగోలు కేంద్రం పరిశీలన

**-రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు**
**-మద్దతు ధర అమలుపై సమీక్ష**
**-పారదర్శకంగా కొనుగోళ్లు చేయాలి**
**-రైతులకు న్యాయమైన ధరలు అందిస్తాం**
**-వేగవంతమైన కొనుగోలు ప్రక్రియపై దృష్టి**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి ఏప్రిల్ 10

రైతులకు ఇబ్బందులు లేకుండా పంట విక్రయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమండ్ల తిరుపతి రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ, తూకం విధానం, రైతులకు అందుతున్న సౌకర్యాలు, మద్దతు ధర అమలు వంటి అంశాలను సమీక్షించారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని సూచించారు. పాలకవర్గ సభ్యులతో కలిసి కేంద్రాన్ని పరిశీలించిన చైర్మన్, రైతులకు న్యాయమైన ధరలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మార్కెట్ యార్డ్‌లో పారదర్శకత, వేగవంతమైన కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు నాయక్, సభ్యులు, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## కరీంనగర్ డైరీ పాల కేంద్రం ఆధ్వర్యంలో పుస్తెమట్టలు అందజేత

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ముత్యాల వనజ పోచిరెడ్డి వాళ్ల కూతురు వివాహానికి పుస్తె మట్టలను కరీంనగర్ డైరీ పాలకేంద్రం పంపిణీ చేయగా గంభీరావుపేట డైరీ చైర్మన్ గంట రమేష్ చేతుల మీదుగా వారికి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గుడికాడి ముత్యంరావు లక్కిరెడ్డి సుభాష్ రెడ్డి గంట శ్రీనివాస్ కొంకట్ నరసింహులు బోయిన గారి లింగం కోటయ్య గారి రాజేందర్ రెడ్డి గోగు రాములు చెల్లాపురం దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



## దళారుల చేతికి ధాన్యం విక్రయించి మోసపోవద్దు

**-సర్పంచ్ అలివేలు.**



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 10.

పినపాక మండల పరిధిలో రైతులకు సౌకర్యవంతంగా ధాన్యం విక్రయించే అవకాశాన్ని కల్పిస్తూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ అలివేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అలివేలు మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే ముందు ప్రభుత్వం నిబంధనల ప్రకారం తేమశాతం, నాణ్యత పరీక్షలు ఉంటాయని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని న్యాయమైన ధరలకు విక్రయించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కేంద్రం ద్వారా త్వరితగతిన ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.రైతుల సమస్యలను పరిష్కరించడంలో గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని సర్పంచ్ అలివేలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, గ్రామ పెద్దలు, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పినపాక మండల కేంద్రంలో పోస్టల్ సబ్ ఆఫీస్ ప్రారంభం

**-పినపాక ,కరకగూడెం మండలాల పిన్ కోడ్ 507117 కాదు.... నేటి నుంచి 507113.**



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 10.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలో గురువారం పోస్టల్ సబ్ ఆఫీస్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఐపిఓ రామ్మూర్తి హాజరుకాగా, స్థానిక సర్పంచ్ అలివేలు పోస్టల్ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అలివేలు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో నూతన పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యాలయం ద్వారా ప్రజలకు పోస్టల్ సేవలు మరింత చేరువవుతాయని, ముఖ్యంగా వృద్ధులు, రైతులు, విద్యార్థులకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.అలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సేవలు, సేవింగ్స్ ఖాతాలు, మనీ ఆర్డర్ వంటి సేవలు సులభంగా అందుబాటులోకి రావడం వల్ల గ్రామీణ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. పోస్టల్ సబ్ ఆఫీస్ ప్రారంభంతో పినపాక మండల ప్రజలకు సేవలు మరింత విస్తరించనున్నాయి.

## గంభీరావుపేటలో కెసిఆర్ క్రికెట్ కప్ టోర్నమెంట్ ప్రారంభం

**-హాజరైన నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10


రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని కేజీ టు పీజీ ఆవరణలో కెసిఆర్ క్రికెట్ కప్ టోర్నమెంట్ శుక్రవారం రోజున ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ యువత క్రీడారంగంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని మండలంలోని ఒక్కో ఎంపిటిసి ఒక్కొక్క టీంగా మండలంలో మొత్తం 13 ఎంపీటీసీలకు గాను 13 టీములు పాల్గొంటారని యువకులకు క్రీడారంగం ఎంతో ప్రాముఖ్యత అని తెలిపారు ఈ కార్యక్రమానికి వీరితోపాటు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ ప్రధాన కార్యదర్శి గంధ్యడపు రాజు సెస్ డైరెక్టర్ నారాయణరావు ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట యాదవ్ తోపాటు వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచ్ లు వార్డు మెంబర్లు మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రతినిధులు నాయకులు కార్యకర్తలతో పాటు యువకులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## జగిత్యాల మాజీ ఛైర్‌పర్సన్ జ్యోతి లక్ష్మణ్‌కు తమిళనాడు ఎన్నికల్లో కీలక బాధ్యతలు

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 10**



జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆడవాల జ్యోతి లక్ష్మణ్‌కు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కీలక బాధ్యతలు అప్పగించారు. వెలచ్చేరి శాసనసభ నియోజకవర్గానికి ఎన్నికల సమన్వయకర్తగా ఆమెను అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ నియమించినట్లు ఏఐసీసీ వర్గాలు వెల్లడించాయి. ఈ బాధ్యతల్లో భాగంగా పార్టీ కార్యక్రమాల సమన్వయం, స్థానిక నాయకత్వంతో కలిసి పనిచేయడం, ప్రచార కార్యక్రమాల రూపకల్పన మరియు అమలు, అలాగే రైతులు, గ్రామీణ ఓటర్లకు పార్టీ విధానాలను చేరవేయడం వంటి కీలక అంశాలను ఆమె నిర్వహించనున్నారు. అదేవిధంగా, కాంగ్రెస్ పార్టీ ఆలోచనలు, రైతు సమస్యలు మరియు పార్టీ అభ్యర్థి అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆమె కీలక పాత్ర పోషించనున్నారు. ఈ నియామకం ఆమెకు ఉన్న అనుభవం, పార్టీపై ఉన్న నమ్మకానికి గుర్తింపుగా పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఆమె నాయకత్వంలో వెలచ్చేరి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## క్రీడలు మానసిక,శారీరక దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయి

**-ఓబీసీ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలనుప్రారంభించిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**




**మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 10:(తెలంగాణ పత్రిక):-**

రాష్ట్ర ప్రభుత్వం యువతను క్రీడల వైపు ప్రోత్సహించడానికి మరియు శారీరక దృఢత్వాన్ని పెంచడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ ఆధ్వర్యంలో నిజాం కాలేజీలో జరుగుతున్న క్రీడా పోటీలను లింగం గౌడ్ పాల్గొని మొదటి రోజు క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములు సహజమని ఈ ఆటలో ఓడిపోతే కృంగిపోకుండా మరోసారి ప్రయత్నించి విజయం సాధించాలన్నారు. క్రీడా పోటీలు శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని అన్నారు. సెల్ ఫోన్ ప్రపంచమైన ఈ రోజుల్లో ఆటలకు ఎవరు యువత సమయం ఇవ్వడం లేదన్నారు. అలాంటిది విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొనడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రం, బీసీ యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యామ్, కుర్మా ఈడిగా శ్రీనివాస్, వీరస్వామి, ఇంద్రం, గూడూరు భాస్కర్, మహేష్, వరుణ్, ప్రణీత్, లక్ష్మణ్, శివతేజ, వికాస్, ప్రమోద్, రోహిత్, సాయికుమార్, సంజయ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి అర్జీలు కరువు

**పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 10:(తెలంగాణ పత్రిక)**



మండల కేంద్రం పాపన్నపేటలో ప్రతి సోమవారం జరుగుతున్న ప్రజావాణి కి అర్జీ దారులు కరువయ్యారు. యథావిధిగా సమస్యల పరిష్కారానికి అర్జీదారులు మెదక్ జిల్లా కేంద్రానికి తరలి వెళ్ళి దరఖాస్తులు సమర్పిస్తున్నారు. వివిధ శాఖల నుండి అధికారులు ప్రజావాణికి హాజరవుతున్న అధికారులు గ్రామ స్థాయిలో తెలిసేలా చర్యలు తీసుకోలేదని గ్రామాల ప్రజల నుండి విమర్శలు ఉన్నాయి. జిల్లాలో అతి పెద్ద మండలమైనా పాపన్నపేటలో అర్జీలు మాత్రం ఒకటి లేదా రెండు రావడం శోచనీయం.

## మందగడ్డ నర్సింగ్ రావు జన్మదినం సందర్భంగా అన్నదానం

**-వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించిన కట్ల చంద్రశేఖర్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి , ఏప్రిల్ 10,(తెలంగాణ పత్రిక)**

మందగడ్డ నర్సింగ్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ దీప్తి శ్రీనగర్‌లోని షిరిడి సాయి ఓల్డ్ ఏజ్ హోమ్‌లో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు భోజనాన్ని అందజేసి, వారి ఆరోగ్యం, సంక్షేమంపై ఆరా తీశారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని వృద్ధులతో కలిసి సమయం గడిపారు..

## చెవి పూర్తిగా వేరైన రోగికి విజయవంతమైన శస్త్రచికిత్స

**-ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నైపుణ్యం**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10**





భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఈఎన్?టి విభాగం వైద్యులు మరోసారి తమ నైపుణ్యాన్ని చాటుతూ ఒక క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. చుంచుపల్లి మండలం రామవరం గ్రామానికి చెందిన నిర్మల (40), భర్త రాయమల్లు, 09-04-2026న తీవ్రమైన గాయంతో ఆసుపత్రిలో చేరారు. ఆమెకు గ్రేడు 4 ట్రామెటిక్ ఎల్విషన్ ఆఫ్ పిన (చెవి భాగం పూర్తిగా వేరైపోవడం) అనే అరుదైన ప్రమాదకర పరిస్థితి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ క్లిష్ట పరిస్థితిని సవాల్‌గా తీసుకున్న ఈఎన్?టి విభాగం వైద్య బృందం అత్యంత జాగ్రత్తగా, నైపుణ్యంతో శస్త్రచికిత్స నిర్వహించి చెవి భాగాన్ని పునఃస్థాపన చేయడంలో విజయాన్ని సాధించింది. శస్త్రచికిత్సకు ముందు అనంతరం పరిస్థితులు కేసు తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉండి, వైద్యుల పర్యవేక్షణలో మెరుగుదల దిశగా ఉంది. ఈ శస్త్రచికిత్సను డాక్టర్ శాంసన్ ఆధ్వర్యంలో ఈఎన్?టి వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసింది. ఈ సందర్భంగా ఈఎన్?టి ఫ్యాకల్టీ, అనస్థీషియా విభాగం వైద్యులు, ఆపరేషన్ థియేటర్ నర్సింగ్ సిబ్బంది టెక్నీషియన్‌లు సమిష్టిగా చేసిన కృషి ప్రశంసనీయం. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అత్యాధునిక, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఈ విజయవంతమైన శస్త్రచికిత్స మరోసారి రుజువు చేసింది.

## మియాపూర్‌లో హెల్మెట్ లేని రైడర్లపై ప్రత్యేక డ్రైవ్ 151 కేసులు నమోదు

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10,(తెలంగాణ పత్రిక)**





సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు శనివారం ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. మియాపూర్ పరిధిలో హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిస్తున్న రైడర్లపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 151 కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తున్న వారిపై జరిమానాలు విధిస్తూ, భద్రతా నియమాల పాటింపు ఎంత ముఖ్యమో వివరించారు. అదేవిధంగా, రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడే హెల్మెట్ వినియోగంపై రైడర్లకు అవగాహన కల్పించారు. హెల్మెట్‌ను సరైన విధంగా ఎలా ధరించాలి, స్ట్రాప్‌ను బిగించడం ఎందుకు అవసరం వంటి అంశాలను ప్రాక్టికల్‌గా చూపిస్తూ వివరణ ఇచ్చారు. ప్రజలు తమ ప్రాణ భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని హెచ్చరించారు..

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యోగా తరగతి నిర్వహణ

**కామారెడ్డి , ఏప్రిల్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా ప్రణాళిక -- ప్రగతి పాలన 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా, హోమియోపతి ఢ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కామారెడ్డి జిల్లా యోగ కేంద్రంలో యోగా తరగతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షత వహించగా, ఆర్డిఓ. గిరి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా స్థాయి అధికారులు వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రగతి పాలన అనేది కేవలం మౌలిక సదుపాయాల అభివృద్ధి మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యాభివృద్ధి కూడా. ఆయుష్ వైద్యం, యోగా మన సంస్కృతిలో అంతర్భాగం. వీటిని ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత ఆరోగ్య శాఖపై ఉంది" అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆయుష్ వైద్య విధానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. యోగా, ఆయుర్వేదం, హోమియోపతి వంటి సంప్రదాయ వైద్య పద్ధతులు ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు జీవనశైలిని మెరుగుపరుస్తాయని, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ మెగా ఆయుష్ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ప్రజలందరూ యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో డి ఎం హెచ్ ఓమాట్లాడుతూ, ఆయుష్ వైద్య విధానాల్లో హోమియోపతి, ఆయుర్వేదం, యునాని వైద్యాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా జీవనశైలి వ్యాధులు నివారణలో యోగా, ప్రాణాయామం కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అనంతరం ఆయుష్ విభాగం యోగా ఇన్‌స్ట్రక్టర్ ఆధ్వర్యంలో 45 నిమిషాలపాటు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో సూక్ష్మ వ్యాయామాలు, తాడాసనం, వృక్షాసనం, భుజంగాసనం వంటి యోగా ఆసనాలు, అనులోమ-విలోమ, భ్రామరీ ప్రాణాయామాలు మరియు ధ్యానం చేయించబడింది. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలపాటు యోగా చేయాలని, తమ పరిధిలో ప్రజలకు యోగా ప్రాముఖ్యతను తెలియజేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు 4జి ఫోన్లు పంపిణీ





**-గూడూరు సర్పంచ్ వాంకుడోతు సునీత కొమ్మాల్ నాయక్ ఆధ్వర్యంలో**

**పెద్ద గూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్ 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని అన్ని అంగన్వాడి టీచర్లకు శుక్రవారం రోజున, గూడూరు సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ చేతుల మీదుగా, 4జీ సెల్ ఫోన్లను అందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు సీడీపీఓ నీలిమ మాట్లాడుతూ.. గతంలో ఇచ్చిన 2జీ ఫోన్లతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఆలోచించి 4జి సెల్ సెల్ ఫోన్ లను పంపిణీ చేశారు. వాటిని జాగ్రత్తగా వాడుకోవాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు. సెల్ ఫోన్ తోటే పిల్లల పోషకాహారం సంబంధించిన పాలు, గ్రుడ్లు, వడియాలు, బియ్యం సంబంధించిన లెక్కలను సెల్ ఫోన్లో నమోదు కార్యక్రమాలు ఉంటాయని, ఫోన్ ద్వారానే వారి విధులను కూడా నమోదు చేయాలని ఆమె కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ మాట్లాడుతూ.. పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడంలో అంగన్వాడీ టీచర్లు ముందుండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్డిసి జయకృష్ణ, సూపర్ వైజర్స్ జ్యోతి, రాజేశ్వరి, కళావతి, శ్యామల, విజయ కుమారి, అంగన్వాడీ టీచర్లు తిరుపతమ్మ, మంగమ్మ, లలిత, రఫీయా బేగం, స్వరూప, మంజుల, ఆయా గ్రామాల అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నర్సింగ్ కళాశాల లో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

కామారెడ్డి , ఏప్రిల్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మరియు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, బాన్సువాడ నందు రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆన్నీ ప్రణుతి అద్వర్యం లో జరగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ లు కె. ఉదయ్ కుమార్, కె. మధుకర్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కె. ఉదయ్ మాట్లాడుతూనిర్లక్ష్యం కారణంగా, అవగాహన లేమి వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. 18 సం॥ల లోపు వాహనాలు నడుపవద్దని, ట్రిపుల్ రైడింగ్ లాంటివి మానుకోవాలని హెచ్చరించారు. ఇంట్లో కుటుంబ సభ్యులతో చర్చించి రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచి రహదారి భద్రత లో భాగస్వాములు కావాలని కోరారు. ఏవిఎంఐమధుకర్ మాట్లాడుతు గుడ్ సమారిటన్ చట్టం గురించి వివరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. మాదక ద్రవ్యాలు ఎక్కడైనా వాడినట్లు తెలిసిన వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆన్నీ ప్రణూతి గారు కూడా పిల్లలను అధికారులు చెప్పినటువంటి సూచనలను పాటించి బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# పాపన్నపేట ముదిరాజ్ నాయకుల ముందస్తు అరెస్ట్



పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్10: (తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ముదిరాజుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పాపన్నపేట మండల ముదిరాజ్ నాయకులను శుక్రవారం పాపన్నపేట పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా, ముదిరాజులను బీసీ–డీ నుండి బీసీ–ఏ లోకి చేరుస్తామన్న ఎన్నికల హామీని తుంగలో తొక్కడం అన్యాయమన్నారు. గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన ముదిరాజ్ నాయకులను, ముదిరాజ్ ప్రజలను రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముదిరాజ్ హక్కుల కోసం పోరాడుతుంటే అక్రమ అరెస్టులతో అణిచివేయాలని చూడటం అప్రజాస్వామికమని అన్నారు. జనాభా దామాషా ప్రకారం ముదిరాజులకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు కొత్తూరి శ్రీనివాస్ ముదిరాజ్, పుట్టి కిరణ్ ముదిరాజ్ కుర్తివాడ, దుర్గయ్య ముదిరాజ్, దారబోయిన మల్లేశం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి







-పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

దేవరుప్పుల, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక):

రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం దేవ రుప్పుల మండల కేంద్రంలో పాడి పరిశ్రమ విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సహకార భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమైక్య లిమిటెడ్(టి ఎస్ డి డి సి ఎఫ్) చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి హాజరై భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ రైతులకు అదనపు ఆదాయ వనరుగా మారుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం పాడి రైతులకు ప్రోత్సాహకాలు, సబ్సిడీలు అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. కొత్తగా ప్రారంభమైన ఈ సహకార భవనం ద్వారా పాల సేకరణ, నిల్వ, పంపిణీ వంటి సేవలు ఒకే చోట అందుబాటులోకి వచ్చి రైతులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. తద్వారా రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా డెయిరీ ద్వారా మంచి ధరలు పొందే అవకాశముంటుందన్నారు. మహిళా సంఘాలు కూడా పాడి పరిశ్రమలో భాగస్వామ్యం కావడం ద్వారా ఆర్థికంగా బలపడతాయని తెలిపారు. చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో పాడి పరిశ్రమను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విజయ డెయిరీ ద్వారా రైతులకు పారదర్శకంగా సేవలు అందిస్తూ, నాణ్యమైన పాల ఉత్పత్తులను వినియోగదారులకు అందిస్తున్నామని తెలిపారు. ఈ సహకార భవనం పాడి రైతుల అభివృద్ధికి కేంద్రంగా మారి, మరింత మంది రైతులను ఈ రంగంలోకి తీసుకురావడానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విజయ డైరీ జనగామ జిల్లా చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రావు, విజయ డైరీ జనగామ జనరల్ మేనేజర్లు మల్లయ్య, మధుసూదన్ రావు, డిడి గోపాల్ సింగ్, మండల పశువైద్యాధికారులు డాక్టర్ శిల్ప, డాక్టర్ సింధు ప్రియా, దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి, కామారెడ్డి గూడెం పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ మహమ్మద్ గులాం రసూల్, పలు గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, డెయిరీ సంఘ సభ్యులు, అధికారులు, గోపాల మిత్రలు, మహిళా సంఘాల ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య శ్రేణులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టరేట్ రహదారి సమీపంలో సానిటేషన్‌పై జిల్లా కలెక్టర్ ఆకస్మిక పరిశీలన



కామారెడ్డి , ఏప్రిల్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టరేట్ రహదారి సమీపంలో శానిటేషన్ పరిస్థితులను శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల్లో శుభ్రత, చెత్త నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. రోడ్డు పక్కన చెత్త , నీటి నిల్వలు వంటి తదితర వాటిని పరిశీలించి సంబంధిత మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు సానిటేషన్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిరంతర శుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా, పట్టణ పరిసరాల్లో పారిశుధ్యాన్ని కచ్చితంగా నిర్వహించడం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన వాతావరణం కోసం అధికారులు సమన్వయము తో కలిసి పనిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని బిజెపి ధర్నా







-బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణం లో ఎమ్మెల్యే, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ బ్రిడ్జ్ నిర్మాణం అనేది సిరిసిల్ల జిల్లాలో మారుమూలన మండలమైన గంభీరావుపేట మూడు జిల్లాలకు ప్రధాన రహదారి అయినా గంభీరావుపేట లింగన్నపేట మధ్యలో గల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంలో స్థానిక ఎమ్మెల్యే కేటి రామారావు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుంది సంవత్సరాల క్రితం బ్రిడ్జి పనులు ప్రారంభించి పనులు ఆలస్యం కావడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది వర్షం వరదల ప్రభావంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి విద్యార్థులకు రైతులకు వ్యాపారులు వాహనదారులకు తీవ్రంగా నష్టపోతున్నారు సంవత్సరాలు గడుస్తున్నా పనుల్లో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. స్థానిక ఎమ్మెల్యే రామారావు ప్రజల సమస్యల పట్ల నియోజకవర్గ అభివృద్ధి పట్ల పట్టించుకోకుండా కేవలం మాటలకే పరిమితమై 10 సంవత్సరాలు నియోజకవర్గ అభివృద్ధిలో తన బాధ్యత రాహిత్యం కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తుంది సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ బ్రిడ్జ్ నిర్మాణంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది వెంటనే పనులలో వేగం పెంచాలి నిర్దిష్ట గడువులో పనులు పూర్తి చేయాలి పనులలో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలి బ్రిడ్జ్ నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రజల ప్రక్షాళన ప్రశ్నిస్తూనే పెద్ద ఎత్తున రాస్తారోకాలు ధర్నాలు ఇస్తామని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాసిద్ హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శిలు మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ ఉపాధ్యక్షులు మోహన్ నర్సింలు రాజు సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ శ్రీనివాస్ దేవేందర్ గౌడ్ దేవేందర్ యాదవ్ రాకేష్ శ్రీనివాస్ తిరుపతి దుర్గేష్ ఓ ఎల్లం రవీందర్ నాయక్ రాజు నరేష్ ఓ రాజు మల్లేష్ గౌడ్ శ్రీనివాస్ చారి రాజు నరేష్ ఎల్లం గణేష్ శ్రీనివాస్ దేవేందర్ సుర రమేష్ ఎల్లం నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ,ఎస్.ఎస్.సి ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు విడుదల




-జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 09 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో ఏప్రిల్/మే 2026 నెలల్లో జరగనున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్.ఎస్.సి , ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద శుక్రవారం ప్రకటనలో తెలిపారు.?ఈ పరీక్షలు ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 27 వరకు నిర్వహించబడతాయని ,అభ్యర్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ https://www.telanganaopenschool.org నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని, విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యామ్నాయంగా మీసేవ వాట్సాప్ సర్వీస్ మొబైల్ నెంబర్ 8096958096 ద్వారా హాల్ టికెట్లను ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవాలని,? అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సిరిసిల్ల నుంచి హైదరాబాద్‌కు బస్సులు పెంచాలి

-టిఆర్ఎస్వి డిమాండ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, తెలంగాణ పత్రిక



జిల్లా కేంద్రం సిరిసిల్ల నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు బస్సుల సంఖ్యను పెంచాలని టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ ప్రకాష్ రావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ... సిరిసిల్ల నుంచి హైదరాబాద్‌కు తగిన సంఖ్యలో నేరుగా బస్సులు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు ప్రయాణిస్తున్నప్పటికీ, వేములవాడ నుండి వచ్చే బస్సులు అక్కడికే నిండిపోవడంతో సిరిసిల్ల ప్రయాణికులకు సీట్లు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, సిరిసిల్ల డిపో నుంచి హైదరాబాద్‌కు అదనపు బస్సులు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ప్రత్యేక సర్వీసులు నడపాలని సూచించారు. లేదంటే టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె అప్రోచ్, ఆరెల్లి వినయ్ కుమార్, ఎండి సమీర్, మడుపు ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

-దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి



దేవరుప్పుల, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక):

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి కోరారు. శుక్రవారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తున్నందున రైతులు వరి ధాన్యాన్ని తేమ లేకుండా తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. తక్కువ ధరలకు దళారులకు విక్రయిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ అవకాశాన్ని రైతులంతా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఈవో కృష్ణ, వార్డు సభ్యుడు గొడిశాల శ్రీనివాస్, నాయకులు, రైతులు ఇంద్రసేనారెడ్డి, ఆకుల వెంకటయ్య, తోటకూరి సోమయ్య, కారుపోతుల సారంగపాణి, మహేందర్, రాజేష్ నాయక్, కొమురయ్య, సోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, రమేష్, జెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో చలివేంద్రం ప్రారంభించిన అదనపు కలెక్టర్ డి.వేణు



పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్-10 ( తెలంగాణ పత్రిక )

పెరుగుతున్న ఎండల దృష్ట్యా కలెక్టరేట్‌కు వచ్చే ప్రజల సౌకర్యార్థం సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కార్యాలయాలకు వచ్చే ప్రజలు దాహార్తిని తీర్చుకోవడానికి ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని, సామాజిక బాధ్యతతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామన్నారు. ప్రజలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రాకూడదని సూచించారు. ఈ చలివేంద్రంలో ప్రతిరోజూ స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ,కలెక్టరేట్ పరిపాలన అధికారి బి ప్రకాష్, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14న నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలి.

-జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి ఎం. రవీందర్



పెద్దపల్లి,ప్రతినిధి ఏప్రిల్ - 10 ( తెలంగాణ పత్రిక )


ఏప్రిల్ 14న జిల్లా కేంద్రంలో నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శుక్రవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ 14న ఉదయం గం.10-00 లకు బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ చౌరస్తా లో నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని కులసంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో కోరారు.

# సంస్కరణల ఆద్యుడు, బడుగు వర్గాల దీప్తుడు జ్యోతి బాపులే

-లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి ,ఏప్రిల్10,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆయన ఒక ఉదారవాది, సంస్కరణవాది.కులవ్యవస్త,అంటరానితనంనిర్మూలనకు జీవితా చరమాం కం వరకు అలుపెరుగని పోరాటంచేసినసంస్కరణ వాది. 11 ఏప్రిల్ ,1827 మహారాష్ట్ర లోని పుణె లో జన్మించారు. భారతీ య సమాజం లో కులాల పేరుతో ఇబ్బంది పడుతు న్న వారి విముక్తి కోసం పోరాటం చేశారు. వారి విద్య అవసరం అని భావించి పుణేలో స్వదేశీ బాలికల విద్యాసంస్థ ను ఏర్పాటు చేశారు. సావిత్రి బాయి పూలే కు విద్య నేర్పించారు. ఉన్నత కులాలు అడుగు అడుగున ఆటంకం కల్పించిన , సంఘ బహిష్కరణ చేయాలని చాలా ఒత్తిడి చేశారు.పూలే స్నేహితు లు ఉస్మాన్ షేక్,అతనిసో దరీ పాతిమాషేక్సహాయ పడ్డారు.మహర్ మరియు మంగర్ వంటి అంటరాని పిల్లల కోసం మూడు పాఠశాలలు స్థాపించారు 1857 తిరుగుబాటు తో నిధులు నిలుపుదలతో, బేధాభిప్రాయాలు రావడం తో కమి టీకి రాజీనామా చేశారు. 1840 లో భార్యాభర్తలు పూణే లోని విశ్రాంబాగ్ లో బాలికల పాఠశాలను స్థాపించారు.1880లో వితంతు వివాహాలను ప్రో త్సహించి, భార్యాభర్తలు శిశు హత్యనివారణ కేంద్రం నిర్వహించారు. చివరకు పూలే తన ఇంటిని, మంచి నీటి. బావిని అంటరాని కులాల వారి కోసం తెరిపించారు. అతని. పుస్తకం గులాం గిరి లో దోపిడి ,అంటారని కులాలకు. మానవ హక్కు లు కల్పించినందుకుకృత జ్ఞతలు తెలియచేశారు. బానిసత్వం అంతం చేయడా నికి తన పుస్తకం గులాం గిరిని యు.ఎస్ కు అంకి తం చేయబడింది. కుల వ్యవస్థ పై వేదాల పై దాడి తో ప్రారంభం అయ్యింది. 1873 సెప్టెంబర్ 24నాడు సత్యశోధక్ సమాజ్ స్థా పించి అణగారిన వర్గాల అభివృద్ధికి హక్కుల సాధ నకోసంశ్రమించారు. ఈ సమాజం లో బ్రహ్మణులము స్లిం లు, ప్రభుత్వ అధికారులు సభ్యులు గా ఉన్నారు.పూలే సొంత కులం మాలి వారు ఆర్థిక. సహాయంఅం దించారు. మనిషిని. మహాత్మునిగా తీర్చిదిద్దేది విద్యే అని బలంగా విశ్వసించా రు.సంఘ సంస్కర్త, కుల వివక్ష పై పోరాడినయోధు డు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం జీవి త చరమాంకం వరకు,



పోరాడిన యోధుడు. ఆ మహనీయుడు సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధన కొరకు నడుంబిగిద్ధం, పునరంం కితం అవుదాం.

# నందిమేడారంలో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖా మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్







-ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం.

-ఆరోగ్యం అనేది మానవునికి అత్యంత గొప్పది

పెద్దపల్లి, ప్రతినిధి , ఏప్రిల్-10 ( తెలంగాణ పత్రిక )

పేద ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.?శుక్రవారం ధర్మారం మండలం నందిమేడారం గ్రామంలో 575 లక్షల తో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి రిబ్బన్ కత్తిరించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఆరోగ్యం అనేది మానవునికి అత్యంత ప్రాముఖ్యమైందని ,?గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా, వారి ఇంటి వద్దనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ ఆరోగ్య కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. నంది మేడారం సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించడానికి ముందు తాను ఎన్నోసార్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి ఆసుపత్రికి సంబంధించిన పరికరాలు, నిధులు, వైద్య సిబ్బంది గురించి ప్రతిపాదనలు అందించిన వెంటనే ఆరోగ్య శాఖ మంత్రి నిధులు మంజూరు చేశారని మంత్రి తెలిపారు.సామాజిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ఎప్పటికప్పుడు పరిశుభ్రత ,నాణ్యమైన వైద్యం అందేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని, ధర్మారం మండలానికి అభివృద్ధి కార్యక్రమాల కోసం అవసరమైన ప్రతిపాదనలు అందించాలని, నిధులు మంజూరు విషయంలో ప్రభుత్వా దృష్టికి తీసుకువెళ్తానని మంత్రి అన్నారు. నందిమేడారం పరిసర ప్రాంత ప్రజలకు ఈ ఆరోగ్య కేంద్రం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, ఆసుపత్రి భవన నిర్మాణం కొరకు స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన స్థలదాత కీర్తిశేషులు మురళీధర్ రావుకు వారి కుటుంబ సభ్యులకు, భవన నిర్మాణం కొరకు పనిచేసిన అధికారులకు, ఇంజనీర్లకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరికరాలు, సరిపడా మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని,? ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో రాజీ పడబోమని ,?నందిమేడారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిరంతరం వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ లా నాయక్, వైస్ చైర్మన్ లింగయ్య, సర్పంచ్ వీర్ పాల్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్. శ్రీధర్,ఆసుపత్రి సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం రోడ్డెక్కిన దోసల గూడెం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యం లో కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై దోసల గూడెం కాలనీలో వారం రోజుల నుండి నీళ్లు రాకపోవడంతో వెయ్యి మంది కలిగి ఉన్న కాలనీలో నీళ్ల కోసం ధర్నా రాస్తారోక చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దోసల చంద్రశీ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేటీఆర్ 10 సంవత్సరాల పాలనలో దోసల గూడెంకు ఒక్క నీల సుక్క కూడా ఇవ్వలేని పరిస్థితి ఇప్పుడు ఉన్నటువంటి సర్పంచ్ మల్లు గారి పద్మ మాలలను చిన్నచూపు చూస్తున్నారన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులను చిన్నచూపు చూస్తూ కనీసం మంచినీళ్లకు కూడా నోచుకోలేని పరిస్థితి ఉన్నదంటే కేటీఆర్ నియోజకవర్గంలోని దోసల గూడెం కాలనీలో నీళ్లు రాకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం సర్పంచ్ గెలిచినప్పటి నుండి



దోసల గూడెం ఏరియాలో ఒక్కసారి కూడా నీళ్ల సమస్య గురించి పట్టించుకోలేదు వార్డు మెంబర్లు గెలవకముందు నీళ్ల సమస్య లేదు గెలిచిన వెంటనే నీళ్ల సమస్య ఎదురు కావడం జరిగింది నీళ్లు ఉన్న దగ్గరనే బోర్లు వేయడం జరిగింది లేని ఏరియాలో బోర్లు వేయలేరు వార్డు మెంబర్ల సమస్య ఏమిటంటే కొత్తగా ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటున్నారు అందుకే నీళ్లు వస్తలేవు అని చెప్తున్నారు తప్ప వార్డ్ మెంబర్లు లేనప్పుడు కూడా ఇందిరమ్మ ఇళ్ల కన్స్ట్రక్షన్స్ నడిచిన అప్పుడు ఎటువంటి సమస్య లేదు ఎస్సీ లోకేషన్ ట్యాంకి మున్నూరు కాపు ఏరియాలో వేయడం



జరిగింది అక్కడ నీళ్లు ఉన్నాయి కానీ వార్డు మెంబరు అక్కడే బోరు వేయడం జరిగింది నీళ్ల సమస్య ఉన్న దగ్గర బోర్ వేయలేదు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దోసల గూడెం ను దత్తత తీసుకొని మా యొక్క దాహార్తిని తీర్చాలని కోరుతున్నాం నమస్కారం ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మద్దెల రాజనర్స్ పిట్ల రఘు కూడలి ప్రవీణ్ కుమార్ నాయకులు టేకుమల చక్రధర్ జీడి వంశీ బంటు కిషన్ జీడి అనంత రాములు శివాజీ మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల ఘాట్లకు వెళ్లే రోడ్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలి

**-మంథని పుష్కర ఘాటు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలి**
**-ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -10 ( తెలంగాణ పత్రిక )

పుష్కరాల ఘాట్లకు వెళ్లే రోడ్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఇంజనీరింగ్ చీఫ్ మోహన్ నాయక్‌లితో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్ అండ్ బి,పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.జిల్లాలోని మంథని, గోలివాడ గోదావరిఖని పుష్కర ఘాట్లకు వెళ్లే రహదారులను నిర్ణీత సమయంలో గా పూర్తి చేయాలని, పుష్కరాల సమయంలో గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర వద్ద రోజుకు 30 వేల మంది భక్తులు వస్తారనే అంచనా తో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర వద్ద 50 శాతం వరకు శాశ్వత పనులు పూర్తయ్యాయని, అక్కడ స్నానాల ఘాట్, కళ్యాణ కట్ట, పిండె ప్రధానం చేసే




స్థలం ఏర్పాటు పనులు రోజుకు లక్ష మంది భక్తులు వచ్చిన తట్టుకునేలా చేపట్టాలన్నారు. సుందిళ్ల గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద రోడ్ల మరమ్మత్తు పనులు, బ్యారెజీ వద్ద రోడ్డు డబుల్ లైన్ చేయాలన్నారు. మంథని గౌతమేశ్వర ఆలయం వద్ద గోదావరి పుష్కరాల సమయంలో రోజుకు రెండు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని , ఇక్కడ సురబండేశ్వర్ స్వామి టెంపుల్ నుండి శివాలయం వరకు ఉన్న ఘాట్ వద్ద ఇన్ ఌ ఔట్ ఏర్పాట్లు చేయాలన్నారు. మంథని పట్టణంలోని అన్ని దేవాలయాలకు అంతర్గత రోడ్లు నిర్మించాలని, పుష్కర ఘాటు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఇఇ బావ్ సింగ్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు

**-జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్**

కామారెడ్డి , ఏప్రిల్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలం మోతె గ్రామం లో 200 కోట్లతో ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కొరకు 25 ఎకరాలలో నిర్మించతలపెట్టిన నిర్మాణనికి శంకస్థాపన చేసిన జహిరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శట్కార్, ఎమ్మెల్సీఅంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్, ప్రజా ప్రతినిధులు ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలం మోతె గ్రామంలో రూ.200 కోట్ల వ్యయంతో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్, ఎంఎల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు





మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల విద్యార్థులు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ఈ పాఠశాలలో 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఒకే చోట చదువుకునే సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. అంతేకాకుండా, విద్యార్థులకు ఆధునిక తరగతి గదులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, క్యాంటిన్ సౌకర్యం, వసతి గృహాలు వంటి అన్ని సదుపాయాలతో ఈ విద్యాసంస్థను నిర్మిస్తున్నామని వివరించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత ప్రాంతీయ విద్యా అభివృద్ధికి ఇది కీలకంగా మారుతుందని అన్నారు.

# విద్యార్థులలో నైపుణ్యం పెంచడానికి కోర్సుల రూపకల్పన చేస్తున్నాము





**- ప్రో. ఇటిక్యాల పురుషోత్తం**

కామారెడ్డి , ఏప్రిల్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ విద్యార్థులలో ఉద్యోగానికి కావాల్సిన నైపున్యాలను పెంచడానికి కొత్త కోర్సుల రూప కల్పనలు చేస్తున్నామని ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపు ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న రెండు రోజుల నేషనల్ కాన్ఫరెన్స్ ఈరోజు ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రో. పురుషోత్తం హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ కేవలం ఇంగ్లీషు భాష నేర్చుకోవడమే నైపుణ్యం కాదని బ్రతకడానికి కావాల్సిన అన్ని రకాల నైపుణ్యాలను నేర్చుకోవాలని అన్నారు. అందుకే నైపుణ్యం పెంచే కోర్సుల రూపకల్పన చేశామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాలను పెంచడానికి ఒక ప్రత్యేక స్కిల్ యూనివర్సిటీ పెట్టిందని గుర్తు చేశారు. విద్యార్థులు ఇలాంటి కాన్ఫరెన్స్ లలో పాల్గొని తగినంత పరిశోధన అనుభవాన్ని పెంచుకోవాలని అన్నారు. యూనివర్సిటీలు పరిశోధనకు కేంద్రాలుగా ఉండాలని అన్నారు. ఉన్నత విద్యామండలి అందుకు సహకారం అందిస్తుందని తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీ సైన్స్ డీన్ మాట్లాడుతూ విద్యార్థులు పర్రిశోధన నైపుణ్యాలు పెంచుకోవడానికి ఈ కాన్ఫరెన్స్ లు ఉపయోగపడతాయని అన్నారు. కాన్ఫరెన్స్ విజయవంతం అయినందుకు శుభాకాంక్షలు తెలిపారు. మరో వక్త రిటైర్డ్ ప్రొఫెసర్ డా.మధుకర్ మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలలో ఫిజిక్స్ ముందుందని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న నూతన పరిశోధనల అయిన సెమీకండక్టర్ ల గురించి ఈ కాన్ఫరెన్స్ చర్చించడం మంచి విషయం అన్నారు. ఇదే స్ఫూర్తితో పరిశోధనలు జరగాలని పిలుపునిచ్చారు. సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ మన ప్రధాన మంత్రి మోదీ చెప్పినట్లు సెమీకండక్టర్ లు డిజిటల్ వజ్రాలు అని గుర్తు చేసారు. ఆ సెమీకండక్టర్ ల గురించి ఈ కాన్ఫరెన్స్ ప్రతిష్టాత్మక యూనివర్సిటీ ల నుంచి ప్రొఫెసర్ లతో ఉపన్యాసాలు నిర్వహించటం విద్యార్థులకు చాలా ఉపయోగం అన్నారు. శాతవాహన యూనివర్సిటీ అధ్యాపకులు డా.సురేష్ కుమార్ మాట్లాడారు. కాన్ఫరెన్స్ కన్వీనర్ డా.మోహన్ బాబు రెండురోజులు జరిగిన కాన్ఫరెన్స్ వివరాలు తెలిపారు. కార్యక్రమాన్ని డా.హరిత లక్కరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుంచి బెస్ట్ ఓరల్,పోస్టర్ ప్రెజెంటేషన్ చేసినవారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.లలిత, వైశాలి, డా.సరిత పిట్ల , దిలీప్, డా.శ్రీమాత వివిధ వి8భాగాల అధ్యాపకులు డా.నాగరాజు, డా.సబిత , వివిధ విశ్వ విద్యాలయాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

కొత్తగూడెం, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శుక్రవారం భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెలువరించారు.కేసు వివరాలు: పెళ్లి మండలం కొత్తతండాకు చెందిన భానోత్ ఈశ్వర్ ఫిర్యాదు మేరకు 2020 డిసెంబర్ 4న టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. తన అక్క గుగ్లోత్ మంగను 16 సంవత్సరాల క్రితం టేకులపల్లి మండలం హనుమతండాకు చెందిన గుగ్లోత్ భాస్కర్‌కు వివాహం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వివాహం అనంతరం భాస్కర్ మద్యానికి బానిసై, భార్యను తరచూ కొట్టడం, దుర్భాషలాడడం, అనుమానించడం వంటి వేధింపులకు గురిచేస్తుండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామ పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయతీలు జరిగినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. 2020 డిసెంబర్ 2న మంగ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో భాస్కర్ తన సోదరుడు నరేందర్‌తో కలిసి ముందస్తుగా పథకం రచించి, ఇంట్లో ఒంటరిగా ఉన్న భార్యను చీరతో గొంతు నులిమి హత్య చేసి, మృతదేహాన్ని ఇల్లందు–ఖమ్మం రోడ్డులో శాంతినగర్ సమీపంలోని బావిలో పడేసినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో భాస్కర్ 2020 డిసెంబర్ 13న పోలీసుల ఎదుట లొంగిపోయాడు. నరేందర్ ప్రారంభంలో పరారీలో ఉండగా, అతనిపై సరైన సాక్ష్యాలు లభించలేదు.కోర్టు తీర్పు: కోర్టు 18 మంది సాక్షులను విచారించిన అనంతరం గుగ్లోత్ భాస్కర్‌పై హత్య నేరం రుజువైనట్లు తేల్చింది. దీంతో భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 302 కింద జీవిత ఖైదు మరియు ?1000 జరిమానా విధించింది. అలాగే సాక్ష్యాలను నాశనం చేసిన నేరం (సెక్షన్ 201) కింద 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు ?1000 జరిమానా విధించింది. మొత్తం ?2000 జరిమానా చెల్లించాలని ఆదేశించింది. అయితే, గుగ్లోత్ నరేందర్‌పై నేరం రుజువు కాలేదని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి వాదించగా, కోర్టు నోడల్ ఆఫీసర్ జి. రాఘవయ్య, లైజన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు, పి.సి.ఎల్. వీరలాల్ సహకరించారు.

# ఛలో మానుకోట

**-మన గూడూరు - మన నియోజకవర్గం**
**-గూడూరు నియోజకవర్గ సాధనే మన ఏకైక లక్ష్యం**




పెద్ద గూడూరు/కొత్తగూడ/ గంగారంఏప్రిల్10.(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల ప్రజల దశాబ్దాల కల... మన గూడూరు స్వయంపాలన దిశగా అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైంది. మన ప్రాంత అభివృద్ధి కోసం, మన ఉనికి కోసం సాగుతున్న ఈ మహా పోరాటంలో మీరందరూ భాగస్వాములు కావాలని ఆశిస్తున్నాం. ముఖ్య ఉద్దేశ్యం: గూడూరు ను ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కోరుతూ.. మానుకోట జిల్లా కలెక్టర్ కు విజ్ఞాపన పత్రం సమర్పణ. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా... గూడూరు అభివృద్ధి కాంక్షిస్తూ.. మన నినాదం మన గూడూరు మన నియోజకవర్గం కోసం ఏకమవుదాం!" కార్యక్రమం వివరాలు: తేదీ:13/04/2026, సోమవారం సమయం: ఉదయం 10:00 గంటలకు. వేదిక: జిల్లా కలెక్టర్ కార్యాలయం, మానుకోట. ముఖ్య గమనిక: గూడూరు నియోజకవర్గ పరిధిలోకి వచ్చే గ్రామ ప్రజలు, యువకులు, మేధావులు మరియు ప్రజా ప్రతినిధులు వేలాదిగా తరలివచ్చి ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయవలసిందిగా, గూడూరు నియోజకవర్గ సాధన జేఏసీ కమిటీ కోరారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల ఆండాలు**



దేవరుప్పుల, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక):

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల ఆండాలు అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని సింగరాజు పల్లి లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆండాలు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. తేమ లేకుండా వడ్లను ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు రైతుల తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. దళారులకు విక్రయించి మోసపోవద్దని ఆమె సూచించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, ఈ కార్యక్రమంలో సింగరాజు పల్లి గ్రామ సర్పంచ్ కొండ మల్లరెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**-నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభానికి సిద్ధం చేయాలి .**



పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 10 ( తెలంగాణ పత్రిక )

శుక్రవారం ధర్మారం మండల కేంద్రం నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పెండింగ్ లో ఉన్న పనులను పెయింటింగ్, లైటింగ్, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్ సంబంధితఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
GENERAL NEWS

## బాన్సువాడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



కామారెడ్డి , ఏప్రిల్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాఎస్పీ ఎం.రాజేష్ చంద్ర శుక్రవారం బాన్సువాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి, సిబ్బంది హాజరు, క్రమశిక్షణ సమయపాలనపై ఆరా తీశారు. బాధ్యతాయుత సేవలు: విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రజల విశ్వాసంపోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులు మరియు ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని త్వరగా పరిష్కరించాలని సూచించారు. అప్పుడే పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. నేరాల నివారణ: జిల్లాలో ఆస్తి సంబంధిత నేరాల నివారణకు ముందస్తు నిఘా అవసరమని, రాత్రి సమయాల్లో నైట్ పెట్రోలింగ్ మరియు గస్తీని మరింత ముమ్మరం చేయాలని ఎస్.హెచ్.ఓ ను ఆదేశించారు. అప్రమత్తత: అనుమానితుల కదలికలపై నిశిత నిఘా ఉంచాలని,శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పి విఠల్ రెడ్డి, ఎస్.హెచ్.ఓ శ్రీధర్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జంగరాయి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ నాగేష్



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10

చిన్న శంకరం పేట మండలం జంగరాయి గ్రామంలో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అదనపు కలెక్టర్ నాగేష్ సందర్శించారు. అనంతరం గ్రామపంచాయతీలో ఇందులమ్మ ఇండ్ల నిర్మాణాలు ఏదశలో ఉన్నాయోనని ఇండ్లను పరిశీలించారు. గ్రామంలోని పాఠశాలను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు విధులకు హాజరు కాగానే మొబైల్స్ అన్ని ఆఫ్ లో పెట్టేసి బోదన చేయవలసిందిగా ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ పర్యవేక్షించి గ్రామ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని సర్పంచ్ ఆవుల గోపాల్ రెడ్డికి సూచించారు. పలు అభివృద్ధి పనులు చూసి అదనం కలెక్టర్ నగేష్.సర్పంచ్ ఆవులగోపాల్ రెడ్డిని సన్మానం చేశారు ఆ తర్వాత గవ్వల పల్లి లో ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మాలతీ, ఎంపీడీవో దామోదర్, హౌసింగ్ ఏఈ లోకేష్, పంచాయతీ కార్యదర్శి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

-చిన్నమదూర్ సర్పంచ్ మైదం జోగేశ్వర్



దేవరుప్పుల, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక):

రైతులు కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని చిన్నమదూరు గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ కోరారు. శుక్రవారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. దేవరుప్పుల మండలం చిన్నమాడుర్ లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ మైదం జోగేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి లబ్ధి పొందాలని అన్నారు. తేమ లేకుండా కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్తా : కోమటిరెడ్డి

-ఆధునిక నాగరిక ప్రపంచంలో ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఘనత నేతన్నలదేనని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు.

చండూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10

చండూరు: ఆధునిక నాగరిక ప్రపంచంలో ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఘనత నేతన్నలదేనని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన గట్టుప్పల్ మండల కేంద్రంలో చేనేత రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మా గ్రామంలో చేనేత కుటుంబాలతో కలిసిమెలిసి జీవించటంతో నా చిన్ననాటి నుండి చేనేత కార్మికుల సమస్యలపై అవగాహన ఉందన్నారు. టెక్నాలజీ పెరిగి మరమగ్గాలు వచ్చిన తర్వాత నేతన్నలకు కష్టాలు పెరిగాయన్నారు. బట్టలు నేస్తున్న నేతన్నల జీవితాలు అంతంతమాత్రంగా ఉంటే.. అవి అమ్మి సొమ్ము చేసుకుంటున్నా వాళ్ళ జీవితాలు మాత్రం చాలా బాగున్నాయన్నారు. చేనేత సమస్యలపై అధ్యయనం చేసి ఒక నివేదిక తయారు చేసుకొని నేతన్నలను ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకపోతానన్నారు. పేదరికంలో ఉండి చేనేత వృత్తి పైన ఆధారపడి జీవిస్తున్న నేతన్నల సమస్యలను ప్రభుత్వం "నేతన్నలకు బీమా చెక్కుల



పంపిణీ నేతన్నల బీమా పథకం కింద ఏడుగురు వ్యక్తులకు రూ.35 లక్షల విలువ చేసే చెక్కులు, చేనేత రుణమాఫీ పథకం కింద 141 మంది నేతన్నలకు 1 కోటి 10 లక్షల 75 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. గట్టుప్పల్ మండల ఏర్పాటు నా రాజీనామా పుణ్యమే అని గుర్తు చేశారు. అంతకు ముందు ఆయన గట్టుప్పల్ మండల పరిధిలోని కమ్మగూడెం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కమ్మగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్ గోలి లూర్థమ్మ నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెరట్ పల్లి గ్రామంలో నిరుపేద మహిళ ఆకుల పద్మ నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నామని జగన్నాథం, విరమళ్ళ శ్రీశైలం, తహసీల్దార్ రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు."దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానన్నారు. ప్రజా ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

## పెగడపల్లి, గోవిందాపురం గ్రామాల యూత్ కు పిల్లలకు క్రీడ పరికరాల పంపిణ







-కొత్తగూడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం. మహబూబాబాద్ ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపిఎస్. ఆదేశానుసారం, డీఎస్పీ తిరుపతిరావు, గూడూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వస్రా వినయ్ కుమార్ ల సూచన మేరకు,సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో, పెగడపల్లి, గోవిందాపురం గ్రామాల యూత్ పిల్లలకు, బడి ఈడు పిల్లలకు క్రీడా పరికరాలను అందజేశారు. తధానంతరం కొత్తగూడ సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. గంజాయి రహిత గ్రామాలుగా, అదేవిధంగా ఈ గ్రామాల్లోని ద్విచక్ర వాహనదారులు అందరూ తప్పనిసరిగా హెల్మెట్లను ధరించాలని, నేడు జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారించాలని, అంతేకాకుండా హెల్మెట్ వాడటం వలన ప్రమాదాలలో మీ ప్రాణాలను కాపాడుతుందని, దానితో మీ కుటుంబాలు రోడ్డు పాలు కాకుండా నివారించవచ్చని సూచించారు. దీనికోసం యువత బడి ఈడు పిల్లలు తమ కుటుంబంలోని తల్లిదండ్రులకు అన్నదమ్ములకు హెల్మెట్ల వాడకం వలన కలిగే లాభాలను వివరించాలని, తప్పనిసరిగా హెల్మెట్లను వాడే విధంగా వారిలో అవగాహన కలిగించాలని తెలిపారు. అదేవిధంగా ఈ గ్రామాలలో సిసి కెమెరాలు వాడకం వలన దొంగతనాలు, గంజాయి, సారాయి, నల్లబెల్లం, పట్టికల రవాణాలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరోధించవచ్చని వ్యాఖ్యానించారు. బడి ఈడు పిల్లలు, యువకులు అందరూ విద్యతో పాటుగా, క్రీడలలో రాణించడం వలన ఏకాగ్రతను, శారీరక దృఢత్వాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి దోహద పడుతుందని వారు అన్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్నవారు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి, వారి గ్రామాల ఉనికిని కాపాడడానికి దోహదపడుతుందని అన్నారు. దీనివలన చదువుపై ఆసక్తి, శ్రద్ధ కలుగుతాయని చెడుపై దృష్టి సారించకుండా, మంచి నడవడికకు చూచికగా దోహదపడుతుందని తెలిపారు. క్రీడల వలన యువకులలో సోదర భావాన్ని కలిగించడంలో దోహద పడుతుందని తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదాన్ని ఒక కళగా కాకుండా, నిజమని రుజువు చేయాలని, పెగడపల్లి గోవిందపురం గ్రామాల యూత్ యువకులకు, పిల్లలకు, గ్రామ ప్రజలకు, మహిళకు, యువకులకు, విద్యార్థిని, విద్యార్థులకు అందరికీ విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ కళాశాల పీజీ ఫలితాల విడుదల

కామారెడ్డి, ఏప్రిల్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి ప్రభుత్వ కళాశాల పీజీ ప్రథమ, తృతీయ సెమిస్టర్ ఫలితాలు విడుదలైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ శుక్రవారం తెలిపారు. తెలంగాణ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ సంపత్ కుమార్ పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. 90 శాతానికి పైగా ఉత్తీర్ణత ఈ సెమిస్టర్ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దాదాపు అన్ని విభాగాల్లో 90 శాతానికి పైగా ఉత్తీర్ణతనమోదు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ అధ్యాపకుల కృషి, విద్యార్థుల పట్టుదలతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించి కళాశాలకు మరింత గుర్తింపు తీసుకురావాలని సూచించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిష్టయ్య మాట్లాడుతూపరీక్షల నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణను పాటించడం వల్ల ఫలితాలను సకాలంలో విడుదల చేయగలిగామని పేర్కొన్నారు. అటానమస్ హోదాపొందిన తర్వాత విద్యా ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా, ఫలితాల్లోనూ నాణ్యత పెరిగిందని తెలిపారు. ఈ




కార్యక్రమంలో కళాశాల పరీక్షా విభాగం అధికారులు రాములు, రాజేందర్ పాల్గొన్నారు.

## ఉచిత ఆయుష్ వైద్య శిబిరంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలి:

పెద్దపల్లి,ప్రతినిధి ఏప్రిల్ 10 ( తెలంగాణ పత్రిక )

ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఉచిత ఆయుష్ వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయుర్వేద, హోమియో, యునాని మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, జిల్లా ఆయుష్ ఆస్పత్రిలో రోజు100నుండి 120 మంది బయటి



రోగులు వైద్య సేవలు వినియోగించుకుంటున్నారని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన మందులు , వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని జిల్లా ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. అంతకంటే ముందు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రకరకాల యునాని, ఆయుర్వేదిక్,




హోమియోపతి మెగా వైద్య శిబిర మందుల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్. శ్రీధర్, ఆయుష్ వైద్యులు ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143